# పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**



16లో...


నల్లగొండ **వార్త**



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 26, మే 2024 | 16 పేజీలు


- యమపాశాలుగా మారుతున్న లూజ్‌లైన్‌లు
- ఏబీ స్విచ్చులు లేకుండా విద్యుత్ సరఫరా
- ఏ చిన్న సమస్య వచ్చిన ఎల్‌సీ తీసుకోవాల్సిందే
- విద్యుత్ ప్రమాదంలో గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
- చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటున్న విద్యుత్ శాఖ

# ముట్టుకుంటే మృత్యువే..



**భువనగిరి, ప్రభాతవార్త :** పొలానికి వెళ్తే ఏ తీగ తెగి కాలుకు చుట్టుకుటుందోనని భయం ... వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుంటే పై నుంచి యమపాశాలు తెగి పడతాయోమేనని భయాందోళన ... సరదగా పిల్లలు ఆడుకోవడానికి మేడ ఎక్కాలంటే గుండ దడ ... ఒరిగిపోయిన స్థంబాలు, దండం తీగలా వేలాడుతున్న వైర్లు ... రక్షణ లేని కరెంటు ట్రాన్స్‌ఫార్మర్‌లతో ఇలా ఏదో ఒక విధంగా మృతువు దూసుకు వచ్చి ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపుతుంది ట్రాన్స్ కో శాఖ. గడిచిన యేడేండ్లలో జిల్లాలో 80 మంది నిండు ప్రాణాలను కోల్పోయారు. ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో పరిధిలో లైన్ తెగినా పశువులు, గేదెలు, మేకలు వాటికి తగిలి మృత్యువాత పడుతున్న సంఘటనలు తరుచూ యాదాద్రి జిల్లా పరిదిలో జరుగుతూనే ఉన్నాయి. కొన్ని సందర్భంలో సిబ్బంది ఒకరికి తెలియకుండా మరొకరు ఎల్‌సీ తీసుకుని పనిచేస్తున్న క్రమంలో విద్యుత్ సరఫరా అయ్యి పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. వ్యవసాయ పొలాల్లో విద్యుత్ తీగలు, స్థంబాలు నేటికి అనేక గ్రామాల్లో ప్రమాదవ అంచుల్లో ఉన్నా సంఘటనలు దర్శనం ఇస్తున్నాయి. ఫలితంగా విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుని నిట్ట నిలువునా ప్రాణాలు పోగొట్టుకుంటున్నా అధికారులు కనికరం చూపడం లేదని వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆవేదనకు గురిచేస్తున్నారు.

2లో..



- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- మద్యం దుకాణాలు బంద్
- 144 సెక్షన్ అమలు
- నేడు జిల్లా కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ పంపిణీ
- ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

# పకడ్బందీ పోలింగ్‌కు చర్యలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో భాగంగా ఈ నెల 27న జరగనున్న పోలింగ్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పించారు. అధికారులు ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సమస్యలు ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమల్లో ఉంటుంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా ఉంచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 203 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 71, యాదాద్రి భువనగిరి జిల్లాలో 37, నల్లగొండ జిల్లాలో 1,65,778 మంది ఓటర్లు నమోదయ్యారు. నల్లగొండ జిల్లాలో 80,559 మంది ఓటర్లు, సూర్యాపేట జిల్లాలో 51,293 మంది ఓటర్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 33,926 మంది ఓటర్లు నమోదు అయ్యారు.



వివరాలు 2లో..

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే తీరుతాం



- గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నను గెలిపించాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఒక్క అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గెలిచిన మళ్లీ రాజీనామా చేస్తా
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న

వివరాలు 8లో..

# ముట్టుకుంటే మృత్యువే..

మొదటి పేజీ తరువాయి











కేవలం 2023 -2024 ఆర్థిక సంవత్సరంలో సుమారుగా ఉమ్మడి జిల్లాలో 54 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆ శాఖ అధికారులే తయారు చేసిన గణాంకాలే వెల్లడిస్తున్నాయి. అలాగే సుమారుగా విద్యుత్ ప్రమాదంలో 80 మూగజీవాలు సైతం చనిపోయినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి జిల్లాలో సైతం 15 మంది వ్యక్తులు, 20 మూగజీవాలు చనిపోయాయి. గత సంవత్సరం సెప్టెంబర్ 13న వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన బండ అంజయ్య, జంగమ్మల దంపతులు తెగి పడ్డ విద్యుత్ వైర్లు తగిలి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భూధాన్‌పోచంపల్లి మండలం కనుమూకులగ్రామానికి చెందిన గజ్జి జంగయ్య, విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడు. ప్రధానంగా గుండాల మండలంలోని అనేక గ్రామాల్లో ఏ,బీ స్విచ్‌లు లేక ఏరియా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో విద్యుత్ మోటార్‌ల వద్ద ఏ చిన్న సమస్య వచ్చినా ఎల్‌సీ లభించకపోతుండడంతో రైతులు తాత్కాలిక మరమ్మత్తులు చేసే ప్రయత్నంలో విద్యుత్ షాక్‌కు గురై నిండు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. ఈ మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో రావుల మల్లేశం, వస్తాకొండూర్ గ్రామానికి చెందిన సుంకరి మహేష్, సుద్దాల గ్రామంలో మబ్బు రాములు, మండకొత్తపల్లి గ్రామంలో కొమురయ్యతో పాటు, సీతారాంపురం గ్రామంలో ఇందిరాల పద్మతో పాటు తుర్కలాషాపురం గ్రామంలో వీరబోయిన రాములుకు చెందిన పాడి గేదె సైతం విద్యుత్ వైర్లు తెగిపడి చనిపోయింది. ఇదే కోవలో పెద్ద పడిశాల గ్రామానికి నత్తి కృష్ణకు చెందిన పాడిగేదె సైతం చనిపోయింది. భువనగిరి మండలం బసవపురం గ్రామంలో మర్రిశంకర్ అనే రైతుతో పాటు ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో మెండెగుజ్జుల సోమయ్య అనే లైన్‌మెన్‌తో పాటు రేణుకుంటలో రామ్‌సింగ్ అనే లైన్‌మెన్ సైతం విద్యుత్ షాక్‌కు గురై చనిపోయారు. మోటకొండూర్ మండలం కాటపల్లి గ్రామంలో గంధమల్ల రాణి, శివరాత్రి గౌరమ్మ విద్యుత్ షాక్‌కు గురై చనిపోయారు. కుటుంబానికి పెద్ద అయిన కుటుంబసభ్యులు కళ్లెటనే విద్యుత్ షాక్‌కు గురై నిండు ప్రాణాలు కోల్పోయి రోడ్డున పడ్డ కుటుంబాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కిందకు వ్రేలాడుతున్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, పాడి పశువులు, మూగజీవాల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా వేలాడే విద్యుత్ తీగలు యేండ్ల తరబడి మరమ్మత్తులు, నిర్వహణ లేక గాలి వానలకు తెగిపడే తీగలు, పడిపోయే స్థంబాలు ఎర్తింగ్ లోపాలు, నాసిరకం పరికరాల కారణంగా ప్రతి సంవత్సరం అటు మూగజీవాలు, ఇటు రైతులు మృత్యువాత పడుతున్నారు. వర్షాకాలానికి ముందే ట్రాన్స్ కో అధికారులు అప్రమత్తం అయ్యి లూజ్‌లైన్‌లను గ్రామాల వారీగా సర్వే చేసి అందుకు అవసరం అయిన ప్రత్యామ్నాయ మరమ్మత్తులు చేపడితే నిండు ప్రాణాలను కాపాడిన గలిగిన వారు అవుతారు. ప్రభుత్వం విద్యుత్ ప్రమాదాల నివారణకు ఏటా కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా ఆచరణలో మాత్రం చేతులు కాలాక ఆకులు పటుకుంటున్నారన్న చందంగా మృతువు సంఘటన చోటుచేసుకున్న తదానంతరం మరమ్మత్తు పనులు చేస్తున్నారే తప్ప ప్రమాదాలకు ముందే దృష్టి సారించి లూజ్ లైన్‌లను, వంగిన స్థంబాలను, తుప్పుపట్టిన స్థంబాలను మరమ్మత్తు పనులు చేయడానికి చొరవ చూపడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో వలిగొండ, రాజాపేట, మోటకొండూర్, బీ.బీ.నగర్, మోత్కూరు, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, ఆలేరు, గుండాల, పోచంపల్లి తదితర మండలాల పరిధిలో దశాబ్దాల కింద గుంజిన విద్యుత్ వైర్లు లూజ్ అయ్యి చేతులెత్తితే అందే ఎత్తులో విద్యుత్ వైర్లు ఉన్న గ్రామాలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా ట్రాన్స్ కో ఉన్నతాధికారులు అప్రమత్తం అయ్యి ఏ గ్రామంలో అయితే ప్రమాదవ అంచున్న ఉన్న విద్యుత్ వైర్లను, ఒరిగిన స్థంభాలను ఏ మేరకు ప్రత్యామ్నాయ మరమ్మత్తులు చేపతారో వేచి చూడాల్సిందే. ఇదిలా ఉండగా జిల్లాలో 220 /132 కే.వీ సబ్ స్టేషన్ ఒకటి ఉండగా, 133/33 కేవీ సబ్ స్టేషన్‌లు 6, 33/11కేవీ 95 విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉండగా జిల్లా పరిధిలో 6814 సింగిల్ ఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు, 26,470 త్రిఫేజ్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి సుమారుగా 4,26,171 మంది వినియోగ దారులకు విద్యుత్ సరఫరా జరుగుతుంది. ఇందులో అత్యధిక ట్రాన్స్‌ఫార్మర్‌లకు ఏ.బీ స్విచ్‌లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో నిత్యం విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గుండాల మండలంలోని మరిపెడగ, వంగాల, తుర్కలాషాపురం, సీతారాంపురం, తదితర గ్రామాలలో ఏ.బీ స్విచ్‌లు లేకుండా నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో ఇటీవల అనేక విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. తుర్కలాషాపురం గ్రామంలో ఇండ్ల పై నుంచి విద్యుత్ తీగలు వెళ్ళడంతో రెండు నిండు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం ప్రాణగండంగా మారిన లూజ్‌లైన్‌లను తొలగించడంతో పాటు గృహాల పైనుంచి ఉన్న విద్యుత్ వైర్లను తొలగించడంతో పాటు ఏబీ స్విచ్‌లు లేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లకు తక్షణమే ఏబీ స్విచ్‌లను అమర్చి విద్యుత్ ప్రమాదాలకు నిండు ప్రాణాలు కోల్పోకుండా ఏ మేరకు ట్రాన్స్ కో ఉన్నతాధికారులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

# పకడ్బందీ పోలింగ్‌కు చర్యలు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లాలో 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేకంగా నిఘా పెట్టారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలలో 12 జిల్లాల పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు ఉమ్మడి జిల్లాలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి.

12 జిల్లాల్లో 4,63,839 మంది ఓటర్లుగా నమోదయ్యారు. పురుషులు 2,88,189 మంది, మహిళలు 1,75,645 మంది, ట్రాన్స్ జెండర్స్ 5 మంది నమోదయ్యారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పురుష ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. అభ్యర్థుల భవితవ్యం పురుష ఓటర్లపై ఆధారపడి ఉంది. 605 పోలింగ్ కేంద్రాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. సదరు కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. 800 మంది ఓటర్లు ఉన్న కేంద్రాల్లో జంబో బాక్సులను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క జిల్లాలో 800 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి జంబో బాక్సులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేటప్పుడు ఓటర్లు ఓటర్ స్లిప్‌తో పాటు ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకొని వెళ్లాల్సి ఉంటుంది. ఒక ఓటరు ఎంతమంది అభ్యర్థుల కైనా ఓటు వేయవచ్చు. అభ్యర్థుల పేరుకు ఎదురుగా ఉన్న గడిలో స్కెచ్‌పెన్‌తో ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాల్సి ఉంటుంది. మేరకు అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు. అభ్యర్థులకు పేరు ఎదురుగా ఒకే నెంబరు వేయకూడదు. ప్రాధాన్యత క్రమంలో వేయాల్సి ఉంటుంది. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బరిలో 52 మంది అభ్యర్థులు రంగంలో నిలిచారు. ఈ నెల 9న నామినేషన్లు దాఖలు చేయగా పదవ తేదీన పరిశీలన చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 13న పలువురు అభ్యర్థులు ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉండగా పోలింగ్ నేపథ్యంలో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు మధ్యం దుకాణాలను మూసి వేయించారు. ఎక్సైజ్ శాఖ అధికారులు దగ్గరుండి వైన్ షాపులను బందు చేయించారు. ఈ నెల 27న సాయంత్రం 4 గంటలకు తర్వాత వైన్ షాపులు తిరిగి తెరవనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సెక్టార్ అధికారులతో పాటు మైక్రో అబ్జర్వర్లు, ఎస్ఎస్‌టి, విఎస్‌టి అధికారులను కూడా నియమించారు. అధికారులంతా పోలింగ్ నిర్వహణపై దృష్టి సారించారు. రెండు రోజులపాటు శిక్షణ కూడా ఇచ్చారు. పోలింగ్, కౌంటింగ్ సంబంధించి అధికారులను, సిబ్బందిని నియమించి శిక్షణ ఇచ్చి ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలను తెలియజేశారు. ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో నేడు జిల్లా కేంద్రాల్లో పోలింగ్ సామాగ్రి పంపిణీకి కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట, నల్లగొండ, భువనగిరి జిల్లా కేంద్రాల్లో మెటీరియల్‌ను పంపిణీ చేయనున్నారు. ఆ తర్వాత ఎన్నికల సిబ్బంది ఎస్కార్ట్ సహకారంతో ఆయా పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో చేరుకొనున్నారు. మెటీరియల్ పంపిణీకి జిల్లా కలెక్టర్లు ఏర్పాటు సిద్ధం చేశారు. పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు.

# తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*

ఎమ్మెల్సీ అభ్యర్థి బరిలో ఉన్న తీన్మార్‌మల్లన్నను అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం హాలియా లోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తీన్మార్ మల్లన్నపై ఎన్నో అక్రమ కేసులు బనాయించి, చిత్ర హింసలు పెట్టిన గత ప్రభుత్వాన్ని గద్దెదించేంత వరకు ప్రశ్నిస్తూ ఉన్నాడని, చివరికి తెలంగాణ ప్రజల కోసం తన ప్రాణదానం చేయడానికి కూడా సిద్ద పడ్డారాన్నరు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి భూములు కబ్జాలు చేయడం, ప్రజలను దోచుకోవడం తప్ప ఇంకో విషయం తెలియదని, పట్టుభద్రుల గోసను ఏనాడు పట్టించుకోలేదన్నారు. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా సెక్రటరీ అల్లంపల్లి జానయ్య, అన్నెపాక శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, రవికుమార్, బూడిద విజయ్, నర్సింహా, పోలేరవి, యడవల్లి రంజిత్, చింతమల్ల శ్రీను, వీరయ్య,



కొండ కొండలు, అనుముల అంజి, సింగారపు నగేష్, బూరుగు సైదులు, సింగాపు మారయ్య, శేఖర్, విగ్నేష్, రవి, జానయ్య, గోవర్ధన్, వెంకన్న, భాస్కర్, రాంబాబు, ప్రభాకర్, మధుసూదన్, సురేష్, రాజు, కొండలు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలుః ఇన్‌చార్జ్ ఏడీఏ సందీప్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*

నకిలీ విత్తనాలు విక్రయించినా, రైతులకు బిల్లులు ఇవ్వకుండా విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఏడీఏ సందీప్‌కుమార్ అన్నారు. శనివారం అనుముల మండలం పులిమామిడి గ్రామంలోని విజయ గణ పతి, రామడుగులోని శ్రీనివాస, హాలియాలోని న్యూ గాయత్రి ఫర్టి లైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్‌లలో తనిఖీలను నిర్వహించారు. ఈసందర్భంగా అయా షాపులలో స్టాక్ వివరాలను, బిల్లులను తనిఖీలుచేసి నకిలీ విత్తనాలు విక్రయించినట్లైతే విత్తనయాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. అయన వెంట హాలియా వ్యవసాయాధికారి ఎమ్.సరిత, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్‌పీ అభ్యర్థికే వికలాంగుల ఓట్లు


*హాలియా, ప్రభాతవార్త, మే 25:*



ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్‌కే వికలాంగుల యువజన సంఘం సంపూర్ణమద్దదు, ఓట్లు ఇస్తున్నామిన వికలాంగుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి శంకర్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ బహుజన వికలాంగులంతా తమ ఓటును బీజేపీ,కాంగ్రెస, టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు పొరపాటున కూడా ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. అణగారిన కులాల పక్షన రాజకీయ సమరం చేస్తున్న డీఎస్‌పీ అభ్యర్థికే బీసీ ఎస్టీ, ఎస్సీ వికలాంగుల దివ్యాంగులంతా ఓటు వేయాలనికోరారు.

# అర్ధిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, మే 25:*



అనుముల మండలం కొసలమర్రి గ్రామానికి చెందిన దొరేపల్లి లింగమ్మ అరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో విషయం తెలుసుకున్న బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శనివారం అమెను పరామర్శించి అర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తిరుమలనాధ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, పాలోజు రమేష్‌చారి, గజ్జల నాగార్జునరెడ్డి, బీవీఅర్‌వైడీఅర్ అధ్యక్షులు గడ్డం సజ్జన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే మోసం

**ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని శాసన మండలికి పంపించాలి**

**మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**



**దేవరకొండ, మే 25, ప్రభాతవార్త:** అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మరోసారి మోసం చేసేందుకు కుట్ర పన్నిందని మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలో ఉదయం బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మార్నింగ్ వాకర్స్‌తో పాటు, క్రీడాకారులను ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలలో ఒక్క బస్సు తప్ప అన్ని పథకాలు తుస్సే అని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజలు త్వరలోనే తిరగబడతారని ఈసందర్భంగా తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి పట్టభద్రులంతా ఓటేసి కాంగ్రెస్ పార్టీకి బుద్ది చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

# కల్తీ విత్తనాల విక్రయిస్తే కఠిన చర్యలు

*కోదాడ ప్రభాతవార్త:*



వ్యవసాయ పనుల సీజన్ ప్రారంభమైన సందర్భంగా పట్టణ సీఐ రాము స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఎరువులు విత్తనాల డీలర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు కల్తీ విత్తనాలను విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సంబంధిత లైసెన్సులను రద్దు చేయిస్తామన్నారు. విత్తనాలను ఎరువులను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు విధిగా రసీదు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్సైలు రంజిత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారి రజిని పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# 43 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో రెండు గృహాలలో అక్రమంగా నిల్వ చేసిన 43 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సివిల్‌సప్లయ్ అర్ఐ సురేందర్‌సింగ్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొల్లెద్దు పాపయ్య, గత కొంతకాలంగా రేషన్‌కార్డు లబ్దిదారుల నుండి అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి,అధిక ధరకు విక్రయిస్తున్నారని విశ్వసనీయసమాచారంతో శుక్రవారం రాత్రి రూరల్ పోలీసులతో కలిసి దాడులు నిర్వహించడంతో వారి ఇండ్లలో నిల్వ చేసిన 43 క్వింటాళ్ల పిడిఎస్‌బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత

*గుర్రంపోడ్, మే 25, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండలం పరిధిలో గల పిట్టలగూడెం గ్రామానికి చెందిన కట్ట రమేష్ ముదిరాజ్ యాక్సిడెంట్ అయ్యి బాధపడుతున్నాడని తెలుసుకొని వారిని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మరియు అదే గ్రామంలో నివసిస్తున్న మర్ల రమేష్ యాదవ్‌ని పరామర్శించి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పాండురంగారెడ్డితోపాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ యంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ యంపిపి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామ్‌రెడ్డి తాజా మాజీ ఉప సర్పంచ్ కుంభం ప్రశాంత్‌రెడ్డి, కట్ట వెంకటేశం, తిరందాస్ అంజయ్య, కట్ట యాదయ్య, కట్ట హరికృష్ణ, బైరు మల్లేష్, కట్ట రవి, దోతి అనిల్, బొమ్ము ఆంజనేయులు, చిలుముల సాయిబాబా, కట్ట భాస్కర్, కట్ట నరసింహ, సైదులు, పోలె నరేష్, బైరు గణేష్, కున్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, గజ్జల శివానందరెడ్డి, పోలోజు రమేష్ చారి, గజ్జల నాగార్జున రెడ్డి, గడ్డం సజ్జన్ మరియు పిట్టలగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అకారణంగా దాడి చేసిన వారిపై చర్య కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం కొత్తజాల గ్రామానికి చెందిన బొమ్మకంటి కిష్టయ్య, అతని కుటుంబ సభ్యులపై ఆ కారణంగా దాడి చేసి, దుర్భాషలాడి గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాజాపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. శనివారం వారు వివరాలు చెబుతూ తన తండ్రి యాదయ్య వ్యవసాయ భావి వద్దకు వెళుతున్న సమయంలో రమేష్ సింగ్ అనే వ్యక్తి ఆ కారణంగా తిట్టాడని, తిరిగి గ్రామంలో వచ్చి తన షాప్ వద్ద రమేష్ సింగ్, ధనరాజ్ సింగ్, విశాల్ సింగ్, తుల్జా భాయ్, మహేశ్వరి అనే వ్యక్తులు తీవ్రంగా ఆగ్రహించి కర్రతో దాడి చేశారని తెలిపారు. అడ్డువచ్చిన తన భార్య లావణ్య, తండ్రి యాదయ్యలను ఇష్టం వచ్చినట్లుగా బూతులు తిట్టారని ఫిర్యాదు చేశారు. రక్తం వచ్చేట్లుగా గాయపరిచి రాయి కర్రలతో దాడి చేశారని ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకొనున్నట్లు ఎస్సై సుధాకర్ రెడ్డి చెప్పారు. వైద్య పరీక్షల నిమిత్తం కిష్టయ్య లావన్యలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



కోదాడ
వార్త



# పారిశుద్ధ్య పనుల పరిశీలన

*నడిగూడెం,మే25,ప్రభాతవార్త :*

మండలంలోని రత్నవరం, రామాపురం గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను శనివారం తహసిల్దార్ హేమమాలిని పరిశీలించారు. మురుగు కాలువలను శుభ్రంగా ఉంచాలని దోమల వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు చేపట్టాలన్నారు. రామాపురంలో పల్లెప్రకృతి వనం, వైకుంఠ దామాన్ని ఆమె పరిశీలించారు. రత్నవరం గ్రామపంచాయతీలో రిసార్డులను పరిశీలించి సిబ్బంది హాజరు శాతాన్ని తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. పారిశుద్ధ్య పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పల్లెప్రకృతి వనాల్లో చెట్లు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు పోసి



సంరక్షించాలన్నారు. పల్లెప్రకృతి వనాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఆరై గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంతాపం

*నడిగూడెం,మే25,ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మన్నెం ప్రతాప్‌రెడ్డి మృతిచెందడంతో కాంగ్రెస్ నాయకులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకు తీరని లోటని అన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారని అన్నారు. ఎన్నో ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి, దున్న శ్రీను, మహేందర్, నాగరాజు, పందిరి వెంకట్‌రెడ్డి, జెలక శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం మల్లేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, విజయరామారావు, విజయ్, శ్రీకాంత్, వంశీ, వెంకటనారాయణ, పుల్లయ్య, భిక్షం తదితర నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

*నడిగూడెం,మే25,ప్రభాతవార్త :*



ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని ఈ వానాకాలం సీజన్‌లో ప్రకృతి వ్యవసాయం అమలు చేసేందుకు అవగాహన పెంచుకోవాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త ములుగూరి గోపయ్య అన్నారు. శనివారం మండలంలోని కేశవాపురం, వెంకట్రామపురం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు వ్యవసాయంలో రసాయనాల వినియోగం పెరుగుతున్నందున వివిధ రకాల జబ్బులు సోకుతున్నాయన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ మహమ్మారి సోకుతుందని అన్నారు. భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్క రైతు అర ఎకరంలో రసాయన మందులు ఉపయోగించకుండా సహజ సిద్ద పద్దతిలో పాటించి సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# పనులను పరిశీలించిన డిపిఓ

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గణపవరంలో ప్రభుత్వ పనులను శనివారం డిపిఓ సురేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరిత హారానికి మొక్కలు వేపుగా పెంచాలన్నారు. గ్రామంలో ఉన్నటువంటి షేకిగ్రేషన్ షెడ్ వైకుంఠధామం పనులను పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ పనుల నిర్వహణలో జాప్యం చేస్తే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పనుల లోపల సవరించుకోవాల్సిన బాధ్యత కార్యదర్శులపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భూపాల్ రెడ్డి, కార్యదర్శి వీరారెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తున్న ఇసుక పట్టివేత

*అనంతగిరి ప్రభాతవార్త:*



అనంతగిరి మండలం శాంతి నగర్ గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి నేల కొండపల్లి మండలం రాజారాం పేట గ్రామానికి చెందిన బండ్ల చరణ్ కుమార్ అను అతను తన యొక్క ట్రాక్టర్ టీ ఎ న్ 0 4 య్ ఋ ఈ 2 0 5 2 గలదానితో శనివారం అక్రమంగా, దొంగతనంగా, ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేయడం జరిగిందని అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

# అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం

*కోదాడ ప్రభాతవార్త:*



అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం, రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఉషా నర్సింగ్ హోమ్‌లో కొమరబండకు చెందిన దాసరి శ్రీనుకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ లక్ష్మీపురంకు చెందిన షేక్ అబ్దుల్ రహి ముద్దిన్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ.. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. షేక్ అబ్దుల్ రహిముద్దిన్ ఇప్పటివరకు ఎంబీఎం ట్రస్టు ద్వారా 22 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని, వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్‌కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్, మంద నాగేంద్రబాబు, దాసరి అఖిల్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలకు విధిగా రసీదు తీసుకోవాలి

## –నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

*కోదాడ ప్రభాతవార్త:*



నకిలీ విత్తనాల విషంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కోదాడ వ్యవసాయ విస్తరణ అధికారి ఝాన్సీ అన్నారు. శనివారం మండల పరిధిలోని కూచిపూడి, కూచిపూడి తండా గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్సులు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి విధిగా రసీదులు తీసుకోవాలని సూచించారు. అధిక దిగుబడులు వస్తాయని నమ్మించి అక్రమార్కులు అంటగట్టే నకిలీ విత్తనాలను కొని రైతులు మోసపోవద్దని తెలిపారు. విత్తన కొనుగోలు, దుక్కులు సిద్ధం చేసుకోవడం, విత్తనాలు నాటడంపై రైతులకు వివరించి జనుము, జీలుగా, పిల్లి పెసర పైర్లతో కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కానరాని సీసీ కెమెరాలు

*నడిగూడెం,మే25, ప్రభాతవార్త :*

మండలంలోని రామాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు కనిపించడం లేదని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. విరాళాలను సేకరించి ఐదారు సంవత్సరాల క్రితం పోలీసు శాఖ సహకారంతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే కానరావడం లేదని పేర్కొన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కనెక్షన్ ఇవ్వకపోవడంతో చోరికు గురైనట్లు గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో చర్చి, గ్రామపంచాయతీ ఉన్నత పాఠశాల, ఎరువుల దుకాణాలు, తదితర ప్రాంతాలలో అప్పుడున్న ఎస్సై ప్రోత్సాహంతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. మంచి లక్ష్యంతో ఏర్పాటు చేసిన కెమెరాలు కానరాకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# నకిలీ విత్తనాలను అమ్మితే చర్యలు

*నడిగూడెం,మే25,ప్రభాతవార్త :*

నకిలీ విత్తనాలను ఎవరైనా అమ్మితే వెంటనే సమాచారం ఇవ్వాలని అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అజయ్‌కుమార్ మండల వ్యవసాయ శాఖాధికారి రాజగోపాల్‌రావు అన్నారు. స్థానికంగా శనివారం విత్తన అదీకృత డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విత్తనాలు అమ్మేందుకు ఎవరైనా వస్తే వెంటనే సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు. విత్తన షాపు డీలర్లు ప్రొపార్మలో సూచించిన అంశాలను నమోదు చేసుకోవాలన్నారు. ఏ రోజు ఎన్ని విత్తనాలు అమ్మారో వివరాల ప్రకారం రిజిష్టర్‌లను నిర్వహించాలన్నారు. అధికారులు తనిఖీకు వచ్చినప్పుడు రిజిష్టర్‌లను చూయించాలన్నారు. ఏ రైతుకు విత్తనాలు అమ్మారో పూర్తి సమాచారాన్ని డీలర్‌లు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రాత్రి వేళల్లో ఎవరైనా విత్తనాలు అమ్మేందుకు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## స్వతంత్ర అభ్యర్ధి అశోక్‌గౌడ్‌ను గెలిపించాలి

గరిడేపల్లి, మే 25 ప్రభాతవార్త

ఎంఎల్‌సి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్ధిగా పోటి చేస్తున్న పాలకూరి అశోక్‌గౌడ్‌ను గెలిపించాలని బహుజన సమాజ్ పార్టీ హుజుర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు కొండమీది నర్సింహరావు కోరారు. గరిడేపల్లిలో శనివారం జరిగిన బహుజనసమాజ్ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్ధి అశోక్‌గౌడ్‌కు రాష్ట్ర పార్టీ మద్దతు ఇవ్వాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి తీన్మార్ మల్లన్న బహుజన వాదినంటు మోసం చేస్తున్న ఊసరవల్లి మల్లన్నను ఓడించాలని కోరారు. ఎన్నికల అఫిడవిటిలో 57 కేసులు ఉన్నట్లు చూపించిన తీన్మార్ మల్లన్నకు నిరుద్యోగుల పక్షాన కొట్లాడే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీని అడ్డుపెట్టుకుని రెండుసార్లు గెలిచిన పల్లా రాజాశ్వరరెడ్డి నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. ఇప్పుడు ఏం మొహం పెట్టుకుని రాకేష్‌రెడ్డిని నిలబెట్టి ఓట్లు అడుగుతున్నారని బిఆర్ఎస్ పార్టీని ప్రశ్నించారు. బహుజన సమాజ్ పార్టీ మద్దతిస్తున్న స్వతంత్ర అభ్యర్ధి అశోక్‌కుమార్‌గౌడ్



సీరియల్ నంబర్ 18పై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పట్టభద్రులు,నిరుద్యోగులంతా ప్రశ్నించే గొంతుకైన స్వతంత్ర అభ్యర్ధి అశోక్‌కుమార్ గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, కోశాధికారి మెరిగ మట్టపల్లి , హుజుర్‌నగర్ మండల అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన సర్వారం యువత

గరిడేపల్లి,మే 25 ప్రభాతవార్త



మండలంలోని సర్వారం గ్రామంలో యువత, గ్రామప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి శనివారం రక్తదాన శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారు. మండలంలోని సర్వారం గ్రామంలో ఖమ్మంకు చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిసోకిన పిల్లలకోసం నిర్వహించిన రక్తదాన శిభిరంలో గ్రామంలోని 53మంది యువకులు, పలువురు గ్రామస్తులు రక్తదానం చేశారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఈసందర్భంగా సర్వారం యూత్ పిలుపునిచ్చారు. ఎంతో సేవాతత్పురతతో రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన సర్వారం యువకులు ఎంతో ఆదర్శనీయమని పలువురు గ్రామపెద్దలు వారిని అభినందించారు.

## ఆంజనేయ స్వామి ఆలయానికి రెండు మైక్ సెట్‌లు అందజేత

వేములపల్లి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకొని భక్తి భావం పెంపొందించుకోవాలని రావులపెంట ఎంపిటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి అన్నారు. శనివారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి రెండు మైక్ సెట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయయ అభివృద్ధికి తన వంతుగా కృసి చేసి దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. అంతేకాకుండా గ్రామంలో ఆపదలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, చంద్రయ్య, కత్తుల సైదులు, శీలం సతీష్, శీలం వినయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన చింత కల్పన అనారోగ్యంతో ఇటీవల మరణించగా మృతురాలి భర్త వెంకన్నకు ఆయన తోటి స్నేహితులు 1990-1991 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్ధిక సహాయంగా రూ.15వేలు నగదును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు బిక్షం రెడ్డి, కే.నరేందర్, టీ.శ్రీనివాస్, దొడ్డి రమేష్, డి.సోమయ్య, కె.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించాలని ప్రచారం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడం భాగంగా శనివారం యాదగిరిగుట్ట పట్టణం మెయిన్ రోడ్‌లో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, స్థానిక బీజేపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్ధి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రట్టణంలో ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచార నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, దొమ్మట ప్రభాకర్, నబీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు, బీజెవైఎం ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, నెమ్మోజు నరేష్, శివరాత్రి శ్రీశైలం, కాలూరి విజయ్, అలేటి కర్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్ధి రాకేష్‌రెడ్డిని గెలిపించండి

మోత్కూర్,ప్రభాతవార్త:



నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్ధి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మోత్కూరు పట్టణంలో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, నాయకులు మర్రి అనిల్, చేతరాశి వెంకన్న, కంచర్ల క్రాంతి, పురుగుల రమేష్, మోరిగాల వెంకన్న, జంగ నరేష్, అమరేందర్, మన్నె నరసింహ, యోగా నందం తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా కరణం రాకేష్

### -ప్రధాన కార్యదర్శిగా తళ్లమళ్ళ సతీష్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొనివెళ్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ కమిటీ విశేష కృషి చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజ రమేష్ యాదవ్ అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశం, డీసీసీ అధ్యక్షుడు కేతావాత్ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ అద్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి సూచన మేరకు మాడ్గులపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుగా మండల కేంద్రానికి చెందిన కరణం రాకేష్‌ను, మండల ప్రధాన కార్యదర్శిగా తళ్లమళ్ళ సతీష్‌ను నియమిస్తూ శనివారం మండల కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నరసింహ, మంత్రాల వెంకట రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ సమక్షంలో నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, అనిల్, సందీప్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. శనివారం ఆయన స్వగ్రామం ధర్మారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేబోయిన లింగయ్య యాదవ్, పాశం సత్యనారాయణ, నిమ్మనగోటి జోజీ, పైళ్ల సోమిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బాలెంల సైదులు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి

కొండమల్లేపల్లి, మే 25 ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం- వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా తెలంగాణ జన సమితి దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జి కర్నెకంట కిరణ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి కల్పన భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. తీన్మార్ మల్లన్న ఒక వ్యక్తిగా కాకుండా శక్తిలాగా గత ప్రభుత్వంలో జరిగిన ప్రభుత్వం అవినీతిని, దౌర్జన్యాలను ప్రజలకు కండ్లకు గట్టినట్లు వ్యాప్తి చేశారని ప్రతీ ఒక్క పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఉదయ్, అంజి, శివ, సిద్దు, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్ధిని గెలిపించాలని ప్రచారం

మోత్కూర్,ప్రభాతవార్త:

మోత్కూర్ మండలంలోని పొడిచేడు అనాజిపురం గ్రామంలో, మున్సిపాలిటీలోని పలు ఓటర్లను కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నంబర్ మూడుపై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, మాజీ ఎంపీటీసీ పానుగుల విష్ణుమూర్తి, మల్లం అనిత, బోయినపల్లి సైదులు, సోలిపురం లక్ష్మి నరసింహ రెడ్డి, వల్లందాస్, వెంకటయ్య, చుక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

మోత్కూర్,ప్రభాతవార్త:

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్ధి గుజ్జల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని శనివారం మోత్కూర్ ఆరెగూడెం ఇంద్రానగర్, ధర్మపురం, పద్మావతి కాలనీ, పృశాలి కాలనీలో పట్టభద్రులను కలుస్తూ ప్రచారం నిర్వమించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య మాట్లాడుతూ.. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్ధి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు ఎనివాస్, ఏనుగు జితేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేష్, జక్క మోహన్ రెడ్డి, మధుసూదన్, గుంటి సతీష్, సజ్జన మనోహర్, కందుకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉప ఎన్నిక తెచ్చిన బిఆర్ఎస్‌కు ఓటు అడిగే అర్హత లేదు

**...డా.కళ్యాణ్ నాయక్**

**చింతపల్లి,25మే,ప్రభాతవార్త:** ఉప ఎన్నిక తెచ్చిన బిఆర్ఎస్‌కు ఓటు అడిగే అర్హత లేదని, రైతులనే దగా చేసిన కాంగ్రెస్‌పార్టీ పట్టభద్రులను నిండా ముంచుతుందని బిజెపి టిఎస్ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి కళ్యాణ్ నాయక్ హాజరై మాట్లాడుతూ అనవసరంగా ఉప ఎన్నిక తెచ్చిన బిఆర్ఎస్‌కు ఓటు అడిగే అర్హత లేదని, రైతులనే దగా చేసిన కాంగ్రెస్‌పార్టీ పట్టభద్రులను నిండా ముంచుతుందని అన్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోని 34 అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నా ఈ ప్రాంతం నుండి రాష్ట్ర లెజిస్లేచర్‌లో ప్రాతినిధ్యం లేని బిజెపికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టం కట్టడం సముచితం అన్నారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులకోసం ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తి ,దశాబ్ధకాలానికి పైగా విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల కోసం పూర్తి సమయం ఇచ్చిన వ్యక్తి 4 దశాబ్దాలుగా పార్టీలు పిరాయించకుండా



నిలకడగా పని చేసిన, ముందుముందు పని చేసే వ్యక్తి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని, విజ్ఞానవంతులు, మేధావులు ఒక్కసారి ఆలోచన చేసి మీ మొదటి ప్రాధాన్యత ఓటు బిజెపికి వేసి గెలిపించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కోశాధికారి ఇస్లావత్ బాలాజి నాయక్, బిజెపి ఓబిసి జిల్లా కార్యదర్శి వెన్నం శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, కుందేళ్ల చెన్నయ్య, గజ్జ అభినవ్, గడ్డి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

# పట్టభద్రులు తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**...కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్**



**చండూరు,25మే,ప్రభాతవార్త:** ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని చండూరు మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత చంద్ర శేఖర్‌గౌడ్ పట్టభద్రులను శనివారం ఒక ప్రకటన ద్వారా కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, వందరోజుల పాలనలోనే 30వేల ఉద్యోగాలు కాంగ్రెస్ పార్టీ కల్పించిందని అన్నారు. పట్టభద్రులు ఎవరికి ఓటు వేస్తే న్యాయం జరుగుతుందో ఆలోచించాలని, తీన్మార్ మల్లన్న నిరుద్యోగులకు, ప్రభుత్వానికి అనుసంధానం కర్తగా ఉంటారన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు నిరుద్యోగ యువత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల కోడ్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి

**వైన్ షాపులను సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు**




**మర్రిగూడ,25మే,ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ నియమావళి, నిబంధనలకు అనుకూలంగా మర్రిగూడ వైన్‌షాపులను నాంపల్లి ఎక్సైజ్ అధికారులు శనివారం సాయంత్రం సీజ్ చేశారు. ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నిల దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు జరుగకుండా ఉండేందుకు ఎన్నికల కేంద్ర అధికారి సూచనల మేరకు శనివారం సాయంత్రం 4 గంటలకు మర్రిగూడలోని మూడు వైన్‌షాపులు సీజ్ చేశారు. ఇష్టానురాజ్యంగా సిండికేట్‌గా వ్యవహరిస్తున్న సాయివైన్స్, ప్రసాద్ వైన్స్, దుర్గా వైన్స్‌లను సంబందిత అధికారులు ప్రభుత్వ నియమ నిబందనల మేకు సీజ్ చేశారు. తిరిగి ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం ఈ వైన్స్ షాపులను తెరవనున్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది నాగరాజు, లింగయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తి చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరగా పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జనుకల శ్యాంసుందర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలోని దత్తాయిపల్లి, ఇబ్రహీంపూర్, వేల్పుపల్లి, జగ్గారెడ్డి కుంట తండా, వెంకటాపూర్, ములకలపల్లి, జెతిరామ్ తండా, పెద్ద తండా గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను నాణ్యతగా చేయాలని, నీటి వసతి, విద్యుత్ కరణ వంటి పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తుర్కపల్లి, వాసాలమర్రి గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. వడ్ల కొనుగోలును త్వరగా పూర్తిచేయాలని, అవసరమైన చోట లేబర్‌ను ఎక్కువగా తీసుకొని వడ్ల కొనుగోలును సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. తుర్కపల్లి మండల కేంద్రంలోని స్కూల్ యూని ఫామ్ సెంటర్‌ను సందర్శించి యూనిఫామ్‌లను నాణ్యతగా త్వరగా పూర్తి చేసి పాఠ శాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి, ఏపీఎం యాదగిరి, సీసీలు బాల నర్సయ్య, పరశురాం, సిఆర్పిలు భాస్కర్, చందు, ఏపీ చైర్మన్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**ప్రైవేట్ పాఠశాల, కళాశాల ఉద్యోగుల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బాలునాయక్**



**దేవరకొండ, మే 25, ప్రభాతవార్త:** వరంగల్ ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలో స్థానిక బంజార భవన్‌లో ప్రైవేట్ పాఠశాల, కళాశాల ఉద్యోగులతోఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమి లేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు మల్లన్నను ఎమ్మెల్సీగా గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు యూసుఫ్, పున్న వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రామ్‌సింగ్, రుక్మారెడ్డి, పాప నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వడ్లమల్ల ఆంజనేయులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత సమావేశం

**రాజాపేట ప్రభాతవార్త:**



ఈనెల 27న జరగబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలంలో స్థానిక నాయకులు, యువకులతో బూత్ లెవల్ సమావేశాలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ గెల్లుశ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ బాలు, బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి ఎం.రేవతి

**చండూరు,25మే,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాలను శనివారం వ్యవసాయ అధికారి ఎం.రేవతి తనిఖి చేశారు. ఈ సందర్భంగా షాపుల్లో స్టాక్ రిజిస్టర్‌లు, బిల్లులు పరిశీలించారు. రైతులకు విత్తన ప్యాకెట్‌లు ఎమ్మార్పి ధరకు మాత్రమే విక్రయించాలని సూచించారు. లేనిఎడల చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొన్న బిల్లులు, విత్తన ప్యాకెట్‌లు పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నిఖిల్‌కుమార్, నాగార్జున పాల్గొన్నారు.

# ఎంపిపి ఎన్నికల్లో బిఆర్ఎస్ విఫలం

**..ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి**

**చండూరు,25మే,ప్రభాతవార్త:**



మెజార్టీ ఎంపిటిసి సభ్యులు ఉన్న ఎంపిపి ఎన్నుకోకపోవడం బిఆర్ఎస్ పార్టీ చేతగాని తనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ కస్తాల ఎంపిటిసి నాతాల వనజ విష్ణువర్ధన్‌రెడ్డి విమర్శించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మొదటి రోజు 5గురు సభ్యులు హాజరుకాక కోరం లేక ఎంపిపి ఎన్నిక వాయిదా వేశారని, మరుసటిరోజు ఒక్కరు కూడా హాజరు కాకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు తమ అంతర్గత విభేదాలను పక్కన పెట్టి ఎంపిపి ఎన్నికకకు సహకరిస్తే ప్రజలు హర్షించేవారన్నారు. ఎంపిపి ఎన్నికల్లో అలసత్వం వహించిన బిఆర్ఎస్ నాయకులకు ప్రజలు సరైన సమయంలో బుద్ది చెబుతారని అన్నారు.

# ఉన్నత విద్యావంతులు, యువకులు రాజకీయాల్లోకి రావాలి

**రాకేష్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని పిలుపునిచ్చిన నాయకులు**

*నార్కట్‌పల్లి, మే 25 ప్రభాతవార్త*

ఉన్నత విద్యావంతులు, యువకులు నిజాయితీ పరులు రాజకీయాల్లోకి రావాలని అటువంటి వారిని ప్రజలు ఆశీర్వదించాలని నల్లగొండ జడ్పీ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పిలుపు నిచ్చారు. శనివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో జిల్లా గ్రంధాలయ మాజీ ఛైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు.రాజకీయాల్లో చెడు వ్యక్తులు , స్వార్ధపరులు, మోసగాళ్ళు ఉంటే మొత్తం సమాజమే చెడిపోయే ప్రమాదం ఉంది కాబట్టి ఉన్నత విద్యావంతులు, నిజాయితీ పరులు, ప్రజాసేవ పట్ల అంకితభావం గల యువత రాజకీయాల్లోకి రావాలి రాణించాలని తపనపడే వారిలో ఒకరైన ఎనుగుల రాకేశ్ రెడ్డికి నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మోదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించి తమ ఆశీర్వాదాన్ని అందించాలని కోరారు.ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి బిట్స్ పిలాని లాంటి ప్రతిష్ఠాత్మకమైన యునివర్సిటీలో ఉన్నత విద్యనభ్యసించి గోల్డ్ మెడల్ కొట్టి, అమెరికాలో కోట్లు సంపాదించే కొలువులు కాదని ప్రజాసేవకోసం వచ్చిన నిజాయితీ పరులు రాకేష్ రెడ్డిని గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.ప్రశ్నించే గొంతు అని యూట్యూబ్ ఛానెల్ పెట్టి ఎంతో మందిని బ్లాక్ మెయిల్ చేసి పార్టీల నాయకులను బెదిరించి సొమ్ము చేసుకుంటూ పబ్బం గడిపే తీన్మార్ మల్లన్న లాంటి వాళ్ళను నమ్మొద్దని,



స్వచ్ఛమైన రాజకీయ నాయకులపై ఎన్నో ఆరోపణలు చేయడమే కాకుండా ఒక విద్యావంతుడినని ప్రచారం చేసుకుంటున్న వ్యక్తి దుర్భాషలాడుతూ వారి మర్యాదను కించపరిచినా అటువంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్టు ఇవ్వడం ఎంతో దారుణమని వ్యాఖ్యానించారు.టిక్కెట్టు ఇచ్చిన పార్టీకి చెందిన నాయకులపైనే వక్రభాషతో దాడి చేసి వారిపై బురద జల్లిన వ్యక్తిని కాకుండా నిజాయితీగా ప్రజాసేవ చేయాలను కున్న ఎనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతునివ్వాలని కోరారు. కార్యక్రమంలో బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, మాజి సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, కోఆప్షన్ సభ్యులు వాజిద్ అలీ, పుల్లెంల వెంకట్, సుధాకర్ రెడ్డి, భాషపాక రవి, నడింపల్లి నరేష్, బొబ్బిలి మహేశ్, అమరవాది సాయి, ఫక్కీర్ సత్తిరెడ్డి, కొప్పు ప్రవీణ్, బుర్రి ఎల్లేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికలో బిజెపిని గెలిపించాలి

**బండి సంజయ్‌కు ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు**

*నార్కట్‌పల్లి, మే 25 ప్రభాతవార్త*



ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ గెలుపుకు ప్రతి ఒక్కరూ ఆయనకు మోదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ విద్యావంతులు, విజ్ఞులైన పట్టభద్రులను కోరారు.మన సమస్యలను పెద్దల సభలో వినిపించేందుకు పట్టభద్రుల సమస్యలు తెలిసిన భారతీయ జనతాపార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు.శనివారం నల్లగొండలో నిర్వహించనున్న ఉప ఎన్నికల్లో భాగంగా పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళణ సమావేశానికి వెళ్తూ మార్గ మధ్యంలో పట్టణ కేంద్రంలోని వివేరా హోటల్ వద్దకు చేరగానే మండల పట్టణ బిజెపి నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొరివి శంకర్, రాష్ట్ర మాజి యువమోర్చా కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, జిల్లా నాయకులు మల్లెబోయిన రమేష్, నడింపల్లి శ్రవణ్ కుమార్, మేడబోయిన శ్రీనివాస్, వడ్డెగోని రామలింగం, నోముల నాగరాజు, యువమోర్చా మండల అధ్యఓఉడు వనం శంకర్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు ఏర్పుల లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి తరాల శ్రీనివాస్, మండల నాయకులు పుల్లా రాజేందర్ రెడ్డి, రూపాని సతీష్, పనస ఉపేందర్, పాలకూర రమేష్, పానుగుల శివ, రాయగిరి శంకర్, పంజాల భరత్, దేశగాని శ్రవణ్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో తీన్మార్ మల్లన్నకు మా మద్దతు

# జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల

*నకిరేకల్, మే 25, ప్రభాతవార్త:*

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల ఈ రోజు నకిరేకల్ ఎన్ఆర్ భవనములు మాట్లాడుతూ గత పాలకుల వల్లే నిరుద్యోగ సమస్య ఏర్పడినది కేంద్రలో ఇండియా కూటమిదే అధికారంలోకి వస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వాలు అనగా బీఆర్ఎస్ మరియు బీజేపి ప్రభుత్వాలు యువకులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పదేళ్లలో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపి పార్టీలకు నిరుద్యోగుల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు



ఇవ్వాలని సిపిఎం నిర్ణయించిందన్నారు. ఇండియా కూటమి భాగంగానే రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బోజ్జ చిన్న వెంకులు మరియు జిల్లా కమిటీ సభ్యులు మరియు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ లగిశెట్టి శ్రీనివాసులు కక్కిరేణి రామస్వామి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

*రామన్నపేట, మే25 ప్రభాతవార్త*

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రేస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కోరారు. శనివారం జె.పి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి తీన్మార్ మల్లన్న అని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతూతన యావదాస్తిని ప్రభుత్వానికి ఆయన అప్పగించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మల్లన్న ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, ఆయనపై బురదజల్లే ప్రయత్నాలు ఇతర పార్టీలకు తగదని హితవు పలికారు. మల్లన్నకు వామపక్ష పార్టీలు సైతం అండగా ఉన్నారని, ఈ నెల 27న జరిగే పోలింగ్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, మేడి రవిచంద్ర, పున్న జగన్మోహన్, బత్తుల క్రిష్ణగౌడ్, జెల్లా వెంకటేశం, గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, ఎం.డి జమీరుద్దీన్, ఎం.డి అక్రం, సాల్వేరు లింగం, మీర్జా అస్లాంబేగ్ పాల్గొన్నారు.






# సేవా కార్యక్రమాలకు లభించిన గుర్తింపు

**విశ్వకర్మ లెజెండ్రీ అవార్డుకు పెందోట సోము ఎంపిక**

*నార్కట్‌పల్లి, మే 25 ప్రభాతవార్త*



సమాజ సేవ, ఆధ్యాత్మిక సేవలతో పాటు కళా సేవ చేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచినందుకు గాను తగిన గుర్తింపు లభించింది.విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ హైద్రాబాదు ఎనిమిదో వార్షికోత్సవం పురస్కరించుకుని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన విశ్వకర్మ లెజెండ్రీ అవార్డు 2024 గాను తెలంగాణ రాష్ట్రం నుండి నార్కట్‌పల్లికి చెందిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వ్యవస్థాపకులు పెందోట సోమయ్యను ఎంపిక చేశారు.ఈ నెల 26వ తేదీన హైద్రాబదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు లెజెండ్రీ అవార్డులను పద్మశ్రీ పురస్కార గ్రహీత వేలు ఆనందాచారి చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేయనున్నట్లుగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాధుల పుష్పగిరి తెలిపారు.ఈ సందర్భంగా పెందోట సోము మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా సమాజ శ్రేయస్సుకు తమ వంతు బాధ్యతగా నిర్వహిస్తున్న వివిధ సేవా కార్యక్రమాలనను గుర్తించి విశ్వకర్మ నాలెడ్జ సెంటర్ విశ్వకర్మ లెజెండ్ అవార్డ్స్ ఇవ్వడం పట్ల యాజమాన్యానికి అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.పెందోట సోముకు ఈ అవార్డు లభించడం పట్ల ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామస్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మండలి చైర్మన్ పరామర్శ

*చిట్యాల, మే25, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పాటి మాధవరెడ్డి, మోహన రెడ్డిల తల్లి అనసూయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం అనసూయమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తెరటుపల్లి హనుమంతు, కౌన్సిలర్లు, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీం, జిట్ట భిక్షం, బురుగు కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

# బయ్యు ముత్తయ్య యాదవ్‌ను పరామర్శించిన దైద రవీందర్

**కేతేపల్లి, మే 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం కేతేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బయ్యు ముత్తయ్య యాదవ్ కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న వారిని శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పరామర్శించారు. వీరితో పాటు మైనార్టీ సెల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ యూసుఫ్ జానీ, కేతేపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ, ఆంటోని, లక్ష్మమ్మ, ముత్తమ్మ, లింగయ్య మరియు యూసుఫ్, మహేష్, సతీష్, వంటెపాక యాదగిరి మరియు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసే తీరుతాం

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలను ధ్వంసం చేసింది
- గ్రాడ్యుయేట్ ఓటర్లంతా మల్లన్నను గెలిపించాలి
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఒక్క అవకాశం ఇవ్వండి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే గెలిచిన మళ్ళీ రాజీనామా చేస్తా
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న





**నల్లగొండ అర్బన్, మే 25, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని రాష్ట్ర వనయవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ శనివారం నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన నల్లగొండ నియోజకవర్గస్థాయి పట్టభద్రుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహించే ప్రతి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో అన్ని రంగాలు విధ్వంసం చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విధాలుగా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు రెండు లక్షల రుణామఫీ రెండు నెలలలో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ ఓటర్లంతా తీన్మార్ మల్లన్నకు అండగా నిలిచి గెలిపించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లన్నపై ఎన్నో కేసులు పెట్టి ఇబ్బందుల గురిచేసిన ధైర్యంగా తీన్మార్ మల్లన్న కేసిఆర్ ప్రభుత్వ అక్రమాలను ఎండగట్టారని అన్నారు. ప్రశ్నించే తత్వం ఉన్న తీన్మార్ మల్లన్న గెలిస్తే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పోటీలో ఉంటే బిఆర్ఎస్ నాయకులు జంకుతున్నారని అన్నారు. ఆయన ఓటమికి అనేక కుట్రలు పన్నుతూ దుష్ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 27న జరిగే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకువస్తానని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయిస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తాను గెలిచిన మళ్ళీ రాజీనామా చేస్తానని అన్నారు. కేసిఆర్ నియంత పాలనపై పోరాటం చేసినందుకు తనపై ఎన్నో అక్రమ కేసులు బనాయించిన ఒకటి కూడా నిరూపించలేకపోయిందని అన్నారు. అక్రమ కేసులతో జైల్లో పెట్టి తనను, తన కుటుంబాన్ని ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన భయపడకుండా నిరుద్యోగుల కోసం పోరాటం చేశానని అన్నారు. గత ప్రభుత్వం తనను చంపడానికి సుపారి కూడా ఇచ్చిందని, అయినప్పటికి తాను దేనికి భయపడలేదని అన్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టి నిరుద్యోగుల కోసం పోరాటం చేశానే తప్ప ఇంతవరకు ఎవరిని ఇబ్బందులకు గురిచేసిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. నిరుద్యోగులు, గ్రాడ్యుయేట్ ఓటర్లంతా ఆలోచించి ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓట్లతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన జాబ్ క్యాలెండర్, పాత పెన్షన్ విధానం అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా జీవో నెంబర్ 46, 317తో నష్టపోతున్న నిరుద్యోగులు, ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు నాయక్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైసన చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, సిపిఎం నాయకులు ఎండి సలీం, సయ్యద్ హాషం, మైనార్టీ నాయకులు బషీర్, ఎంఎ ఖాన్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు, పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యూఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రాడ్యూయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

## మున్యా తండాలో ప్రజలకు

# మంచినీటి కటకట

- నెలరోజులుగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు
- పంచాయతీ కార్యదర్శి పట్టించుకోవడంలేదని
- ఖాళీ బిందెలతో నిరసన
- మండల అధికారులు కార్యదర్శిపై చర్యలు తీసకోవాలని కోరుతున్న ప్రజలు



**పెన్‌పహాడ్, 25మే, ప్రభాతవార్త:** వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారించాలని ఒ పక్క ప్రభుత్వ అధికారులు ఊదరగొడుతూనే మరోపక్క తాగునీటికోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలను పట్టించుకోని ఘటన మండంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని మేగ్య తండా గ్రామ పంచాయతీ ఆవాసం మున్యా తండాలో గత నెల రోజులుగా మంచినీరు రాక గ్రామంలోని ప్రజలు, పశువులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో స్కీం బోరు మోటారు కాలిపోయి మరమ్మత్తులకు గురి కాగా దానిని బాగు చేయించాల్సి న స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రత్యేక అధికారి ,మండల అధికారులు పట్టించుకోకపోవడంతో నానా అవస్థలకు గురవుతున్నామని ,దీనికి తోడు ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండటం వల్ల బావుల్లో కూడా నీరు లేక చచేతి పంపులు పని చేయక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆ గ్రామ ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తుఆన్నరు. తమకు త్రాగునీరు అందించని అధికారులు ఉంటే ఏంటి..లేకుంటే ఎంటని ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుడా ఖాళీ బిందెలతో అధికారు డాండాం అంటూ నిరసన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా ఎన్నిసార్లు స్థానిక కార్యదర్శిని మంచినీలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కీంబోరును బాగు చేయించాలని అడిగితే తమ వద్ద నిధులు లేవని, తానేమి చేయలేనని పంచాయతీ కార్యదర్శి లెక్క చేయకుండా చేతులెత్తేశారని , ఇలాంటి అధికారి మాకు ఉన్నా ఒకటే...లేకున్నా ఒకటే అంటూ ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యదర్శిపై చర్యులు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారిని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు వారానికి ఒక సారికూడా స్నానం చేయలేని పరిస్థితి ఏర్పడిందని వారు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పట్టించుకొని తమకు తాగునీరు అందించి తమ ప్రాణాలు కాపాడాలని వారు ప్రభుత్వాన్ని, అధికారులను అభ్యర్థిస్తున్నారు. లేని ఎడల ఎంపిడివో కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు. ప్రజలకు తాగునీరు అందించేందుకు సంబందిత అధికారలు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...



## పోలింగ్ ముగిసే వరకు ప్రచారం నిర్వహించవద్దు

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువ నగిరి ప్రభాతవార్త:** ఎంఎల్‌సి పట్టభద్రుల ఉప ఎన్నికలో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి బహిరంగ సభలు, సమావే శాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేదమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్ల గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు ఈనెల 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతున్నందున ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శాసనమండలి ఉప ఎన్నిక సందర్భంగా పోలింగ్ ముగిసే సమయమైన 27వ తేదీ సాయంత్రం 4 గంటల ఆధారంగా చేసుకుని 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారం చేయవద్దని ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అందువల్ల ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, పార్టీలు శనివారం సాయంత్రం 4 గంటల నుండి వారి ప్రచారాన్ని ముగించాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంఎల్‌సి ఎన్నికకు సంబధించి ఎలాంటి బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, ఎన్నికలకు సంబంధించిన విషయాలను టీవీలు ఇతర మాధ్యమాలలో ప్రదర్శించకూడదని, అలాగే ప్రజలకు ఎన్నికలకు సంబంధించిన విషయాలు తెలియజేయడం, ఓటర్లను ఆకర్షించడం వంటివి చేయరాదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేసినట్లయితే ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా శిక్షార్హులవుతారని వెల్లడించారు. అందువలన శాసనమండలి ఉప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 1951 ప్రజాప్రతినిధ్య చట్టంలోని 126వ సెక్షన్‌ను తప్పకుండా పాటించి పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని తెలిపారు.

# కాళేశ్వరం తర్వాత అతి పెద్ద స్కాం పౌర సరఫరాల శాఖలోనే

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై నాకు నమ్మకం ఉంది
- అవినీతిపైన సెట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్



**నల్లగొండ అర్బన్, మే 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో కాళేశ్వరం తర్వాత అతి పెద్ద స్కామ్ పౌరసరఫరాల శాఖలోనే జరిగిందని బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం నల్లగొండ పట్టణంలో బీజేపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడుతూ సివిల్ సప్లై శాఖ అడ్డాగా మారిందని, ఆ శాఖ నష్టాల్లో ఉండటానికి కారణం ఏంటి? మధ్యవర్తిగా ఉన్న సివిల్ సప్లై శాఖ ఎందుకు నష్టాల్లో ఉందని, కొందరు కాంగ్రెస్ నాయకులు శాఖను అడ్డం పెట్టుకుని అవినీతి చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు మిల్లర్లతో కుమ్మక్కయ్యారని, కాంగ్రెస్ నేతలు వేల కోట్ల రూపాయలు దండుకుని ఢిల్లీకి పంపుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సివిల్ సప్లై శాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై నాకు నమ్మకం ఉందని, కానీ ఆయన కత్తి తీయడం లేదని పేర్కొన్నారు. ఏ రైస్ మిల్లర్ల నుంచి ఏ నాయకుడికి ఎంత వాటా ముట్టిందో బయట పెట్టాలని, సివిల్ సప్లై శాఖలో అవినీతిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించేద్దాము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని సవాల్ విసిరారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం చేస్తారని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ నాయకులకు పాలాభిషేకం చేస్తారని తెలిపారు. పౌరా సరఫరాల శాఖ అత్యధిక అప్పులకుపంగా మారిందని విమర్శించారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజల నుండి రెట్టింపు వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ మూటగట్టుకుందిన్నారని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్‌కు ఓటు వేశారని అన్నారిరిన ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు, మేధావులందరూ బీజేపీకే ఓటు వేస్తారని అంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ఆమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేసింది కేసీఆర్, కేసీఆర్‌కు వ్యతిరేకంగా కొట్లాడినది బీజేపి పార్టీ కానీ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారున్నారని తెలిపారు. రైతుల కోసం, నిరుద్యోగుల కోసం, ఉద్యోగుల కోసం కొట్లాడింది బీజేపీ కానీ వీళ్ళందరూ కాంగ్రెస్ పార్టీకే ఓటేశారు. అనంతరం పట్టణంలోని బండారు గార్డెన్లో పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి. చంద్రశేఖర్, సంకినేని వెంకటేశ్వర్లు, నూకల నరసింహారెడినడ, సాంబయ్య, శ్రీదేవి రెడ్డి, పల్లి రామరాజు యాదవ్, పట్టభద్రులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపునకు డిమాండ్

జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడి

రాజారాం యాదవ్

నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త



స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ముందుకు వెళ్తే ఎన్నికలను అడ్డుకుంటామని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం యాదవ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో వివిధ బీసీ, కుల సంఘాల నాయకులతో కలిసి విలేఖరుల సమావేశంలో రాజారాం యాదవ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి విజయభేరీ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేతుల మీదుగా ప్రకటించిన బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ కట్టుబడి ఉండాలని అన్నారు. కానీ..లోక్ సభ ఫలితాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని రాజారాం యాదవ్ ఆరోపించారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్, అధికార యంత్రాంగానికి సీఎం ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కులగణన, సామాజిక న్యాయం పేరుతో అసెంబ్లీ ఎన్నికల్లో లబ్ధి పొందిన కాంగ్రెస్..మరోసారి బీసీలను మోసం చేసేందుకు సిద్ధమైందని విమర్శించారు. కులగణన చెయ్యకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఆగమేఘాల మీద స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఏం ఉందని ప్రశ్నించారు. ముఖ్యంగా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి, కులగణన బిల్లుకు చట్టబద్ధత కల్పించి, శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించాలని అన్నారు. అలాగే కులగణన విధివిధానాల కోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అయినా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైతే.. జూన్ 8న ఇందిరాపార్కు దగ్గర వేలాది మందితో మహాధర్నా కార్యక్రమం చేస్తామని, అప్పుడు కూడా మొండిగా వెళ్ళితే.. జూన్ 15న సెక్రటేరియట్ ను దిగ్బంధనం చేయనున్నట్టు రాజారాం యాదవ్ ప్రకటించారు. దశాబ్దాల సామాజిక వర్గాల న్యాయమైన డిమాండ్ సాధన కోసం తెలంగాణ తరహాలో మరో పోరాటానికి అంతా సిద్ధం కావాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షుడు రాజారాంయాదవ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమ నేత చెరుకు సుధాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను నిజాయితీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా ఆ పార్టీలో ఉన్న నాయకులు కృషి చేయాలని కోరారు. అలాగే బీసీ జనసభ తలపెట్టిన జూన్ 8న మహాధర్నా, 15న సెక్రటేరియట్ ముట్టడికి బీసీ సంఘాలు, కుల సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుగు లక్ష్మీనారాయణ ప్రకటించారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మైదాసు సంజయ్, ఎంబీసీ జాతీయ కన్వీనర్ సత్యనారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు నేలపట్ల రమేష్, అడ్వాకేట్ జేఏసీ లొడంగి గోవర్ధన్ యాదవ్, యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు మామిడి పద్మ, కె.పర్వతాలు, ఎ. చంద్రయ్య, సంకరబోయిన శివకుమార్, పొడిశెట్టి అరవింద్, మునాస ప్రసన్నకుమార్, పి.ఆనంద్‌గౌడ్, జి. దశరథ, వలకీర్తి శ్రీనివాస్, పగిళ్ల క్రిష్ణ, శివ యాదవ్ పాల్గొన్నారు.

# రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సామూహిక పారాయణం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి నారిశక్తి మహిళా సంఘం సామూహిక పారాయణం చేపట్టారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విష్ణు సహస్ర నామార్చనలు, హనుమాన్ ఛాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు, హనుమాన్ చాలీసా, గోవింద నామాలు, శ్రీ లలిత సహస్రనామార్చనలు పలు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాల్ల పద్మ, బిర్రు భాగ్యలక్ష్మి, రాపాక వైష్ణవి, రాపాక భాగ్యలక్ష్మి, పెంట రజిత భాయి, బచ్చలి అనిత, అమృత, చామకూర అరుణ, బి.హిమ వర్షా, చిన్నం జయశ్రీ, మల్లీశ్వరి, హిమవర్ష, మోక్ష, ఉప్పల స్వప్న తదితరులున్నారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లకు మంగళహారతి నైవేద్య సమర్పణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. గ్రామ ప్రజల క్షేమం కోసం ప్రతి శనివారం పారాయణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నారిశక్తి మహిళలు చెప్పారు.



## నల్లగొండ వార్త

# పట్టభద్రులు ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్



**కట్టంగూర్, మే 25, ప్రభాతవార్త** వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న బిజెపి బలపర్చిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాథాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మండలవ్యాప్తంగా ప్రేమేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ పట్టభద్రులంతా బిజెపి బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. నిరుద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో గళం విప్పాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలిస్తే చట్టసభల్లో ప్రశ్నించలేడన్నారు. ఈ ప్రచారంలో బిజెపి మండల కార్యదర్శి నీలం నాగరాజు, బిజెపి నాయకులు బెడవాడ సంతోష్, బొమ్మగాని నాగరాజుగౌడ్, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

కట్టంగూర్, మే 25,ప్రభాతవార్త



ఈనెల 27వ తేదీన జరిగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ శాసనసమండలి పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ శాసనమండలిలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలను తీర్చడంలో కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీతోనే విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, యువత, మేథావులు, విద్యార్థులు ఆలోచించి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలన్నారు.

# ముదిరాజులను బీసీడి నుండి బీసీఏ లోకి మార్చాలి

నాగారం, మే 25, ప్రభాతవార్త :



ముదిరాజులను బిసి-డి నుండి బిసి -ఏలోకి మార్చాలని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి మండల నాయకులు బైరబోయిన శ్రీనివాసులు శనివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ముదిరాజ్‌లను బీసీడీలోనే కొనసాగించడం వలన పొందాల్సిన హక్కుల్ని పొందలేక అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి-డి నఉండి బిసి-ఏలోకి మార్చినప్పుడే ముదిరాజులకు ఖచ్చితమైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం చేపల చెరువులను ముదిరాజుల హక్కుగా భావించి వారికే అప్పజెప్పాలని కోరారు. చేపల చెరువులను కాంట్రాక్టర్లకు అప్పచెప్పడం వలన ముదిరాజులు ఉపాధిని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రశ్నించే గొంతుక మల్లన్నను గెలిపించాలి

### ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌నాయక్

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*

నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి బలపరిచిన తీర్మాన్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనిఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్‌నాయక్, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు ఎంఎ అరీఫ్‌లు కోరారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగులు ఉద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుక తీర్మాణ మల్లన్న అన్నారు. తీర్మాన్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారంటి పథకాలు, అగస్టు నాటికి రైతుల కోసంరెండు లక్షల రుణమాఫీ




అందజేయడం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. అయన వెంట నియోజకవర్గ అధ్యక్షులు చందాల ప్రశాంత్‌కుమార్, కేతావత్ దీనిష్, నవీన్‌నాయక్, సంజీవ్, రాము, పవన్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాకు వద్దు ఈ గ్రామకార్యదర్శి

### సాధారణ పనులకైనా నెలల తరబడి
### యాజమాన్య ధృవీకరణ పత్రం జారీకి కార్యదర్శి
### కాళ్లమీద పడి వేడుకున్న వైనం

*తుంగపాడ్(మిర్యాలగూడ), మే 25 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం తుంగపాడ్ గ్రామపంచాయతీలో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి ఇక్కడ ప్రజలకు ఎలాంటప్రభుత్వ పనులు అవసరం పడినప్పటికీ నెలల తరబడి తన చుట్టూ తిప్పుకుంటున్నాడని మాజీ సర్పంచ్ సలహాదారు మచ్చ వెంకన్నతో పాటు స్థానికులు అరోపించారు.గ్రామ వాసి ఉప్పు రమణ తన ఇంటి యాజమాన్య ధృవీకరణ సర్టిఫికేట్ కోసం శనివారం గ్రామకార్యదర్శి గంజి యాదగిరి వద్దకు వెళ్లగా అ పత్రాలను నిర్లక్ష్యంగావిసిరేశారు. తన అరోగ్యం బాలేదని ఎలాగైనా సర్టిఫికేట్ జారీ చేయాలని వేడుకుంటూ సదరూ కార్యదర్శి కాళ్లమీద పడి వేడుకున్నప్పటికీ స్పందించని తీరుపై గ్రామస్తులునిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి వస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర పనులపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోగా



గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టే పనులకు నెలల తరబడి తిరగాల్సి వస్తుందని అవేదన వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శితమకు వద్దన్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో గ్రామకార్యదర్శిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరిని వివరణ కోరగా యాజమాన్య హక్కు పత్రం జారీ తమ పరిధిలో ఇవ్వలేనన్నారు.

# రాకేష్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

*త్రిపురారం,25మే,ప్రభాతవార్త:*

వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారాస అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పార్టీ శ్రేణులు పట్టభద్రులను కలుస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజి సర్పంచ్, తెలంగాణ మలి దశ ఉధ్యమకారుడు అనుమల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యావం తులు,మే ధావులు, పట్టభద్రులు నిస్వార్థంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేసే యువకుడు,విద్యావంతుడు ఏనుగుల రాకేష్‌రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు.పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం గత నాలుగు సార్లుగా పార్టీ ప్రతినిధులుగా చట్టసభల్లో



ప్రాతినిధ్యం వహించినందున పట్టభద్రుల గొంతుక వినిపించే ఆయనకు విజ్ఞతతో ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజి ఎంపిటిసి మజ్జిగపు వెంకట్‌రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో రేణిగుంటలో హనుమాన్ శోభయాత్ర

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రేణిగుంట గ్రామంలో హనుమాన్ మాల ధారణ భక్తులు శనివారం శోభయాత్ర కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమంతుని విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగిస్తూ భజనలు చేస్తూ ప్రధాన వీధులలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం గ్రామ అభివృద్ధి అందరికీ ఆరోగ్యం కోసం మాలాధారణ భక్తులు శోభాయాత్ర నిర్వహించినట్లు చెప్పారు.

# ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

*త్రిపురారం,25మే,ప్రభాతవార్త:*



మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్సీ మంకెన చిన కోటిరెడ్డి ,పద్మావతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి దేవాలయ పాలక మండలి సభ్యులు , అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.దేవాలయ కమిటి ఆధ్వరనయంలో పూలమాలలు ,శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం వేదపండితులు పణ ికుమా రాచార్యులు,సంజయ్ త్రిపాఠిల బృందం వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. బ్రహ్మోత్సవాల ముగింపు ఘట్టాల్లో ప్రధానమైన చక్రస్నానం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.వారి వెంట ఎంపిపి అనుమల పాండమ్మ, నాయకులు మార్తి భారత్‌రెడ్డి, అనుమల శ్రీనివాస్‌రెడ్డి, అనంతరెడ్డి తదితరులు ఉన్నారు.




# మున్సిపాలిటీ అదాయం వ్యయాలపై సోషల్ అడిట్ చేయాలి

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అదాయ వ్యయాలపై సోషల్ అడిట్ నిర్వహించాలని సామాజికవేత్తలు డిమాండ్ చేశారు.శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సామాజిక కార్యకర్త రుషికేశ్వర్‌రాజు మాట్లాడుతూ ప్రజల నుండి పన్నుల రూపంలో వసూలు చేసిన నగదు లెక్కలు తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు. 15 ఏండ్లుగా మున్సిపాలిటీలో జరిగిన పాలనాపరమైన అభివృద్ధి కార్యక్రమాలపై సోషల్ అడిట్ నిర్వహించి పాలకులు తమ నిజాయితీ చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుముల కొండలు, కార్తీక్, రాజు, మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

### చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 25 ప్రభాతవార్త*



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని నల్లగొండ జిల్లా రైతుబంధుసమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను అభ్యర్థించారు.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుగా మండలిలోప్రజా సమస్యలపై కొట్లాడ గల సమర్థుడు రాకేష్‌రెడ్డి అన్నారు. అయన వెంట మండల బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, వైస్ఎంపిపి అమరావతి సైదులు, మండల ప్రధానకార్యదర్శి పిసికే ప్రసాద్, మాజీ సర్పంచ్ మద్దెల శ్రీలతవిక్టర్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్ర్రాల పరిశీలన

*త్రిపురారం,25మే,ప్రభాతవార్త:*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శని వారం తహసీల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె పదవ తరగితి గదిలో ఏర్పాటు చేసిన 527,7వ తరగితి గదిలో ఏర్పాటు చేసిన 528పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి మౌలిక వసతులను ఎంపివో కోడిరెక్క రాజేందర్‌ను అడిగి తెలుసు కున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 27న ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్న పోలింగ్‌లో 1962 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో నీడ కొరకు టెంట్, సరైన వెలుతురు వచ్చేలా విద్యుత్ , మంచినీరు, పారిశుధ్యం తదితర సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఆమె వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్ ఉన్నారు.

# ప్రసవాలను ప్రోత్సహించాలి

## డాక్టర్ కోటాచలం

ప్రభాతవార్త, సూర్యాపేట:

సూర్యాపేట జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పులు జరగాలని అందుకు ఆరోగ్య వైద్య సిబ్బంది కృషి చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. శనివారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూర్యాపేటలో మెడికల్ సూపరింటెండెంట్, గర్భిణీ స్త్రీల విభాగాధిపతి, స్త్రీల వైద్య నిపుణులు, ప్రజారోగ్య ప్రోనరగామ్ అధికారులకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతి గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించాలని, ఇక్కడ గర్భిణీ స్త్రీ యొక్క ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితినీ దృష్టిలో ఉంచుకొని సాధారణ ప్రసవాలు ప్రోత్సహించి నిపుణులైన డాక్టర్లచే నిర్వహిస్తారని, అందుకు అందరూ సహకరించి ఇక్కడ ప్రసవాలు చేయించుకోవాలని కోరారు. అవసరమైతే వారి ఆపరేషన్ చేసి కాన్పులు నిర్వహిస్తారని తెలియజేసారు. ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని, అందుకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది నరపతి గర్భిణీ స్త్రీని ప్రోత్సహించి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని విజ్ఞప్తి చేసారు. అవసరం లేకున్నా ప్రైవేటు ఆసుపత్రులలో సిజేరియన్ సెక్షన్ డెలివరీలు చేస్తారని, గర్భిణీ స్త్రీలు మునుముందు వారికి అనారోగ్య పరిస్థితులు ఎదురవుతాయని, ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. మొదటి



కాన్పు సిజేరియన్ గెలివరీ అయితే తదుపరి నరపసవం కూడా సిజేరియన్ డెలివరీ చేయాల్సి వస్తుందని, అందుకు గర్భిణీ స్త్రీలు ఓపికతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేరి సాధారణ కాన్పులు చేయించుకోవాలని ఈ సమీక్షలో కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చేరి సాధారణ కాన్పులు చేయించుకోవాలని ఈ సమీక్షలో కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులలో చేరి, ప్రసవం కోసం ఎదురుచూస్తున్న గర్భిణీ స్త్రీలకు మాయ మాటలు చెప్పి ప్రైవేటు ఆసుపత్రులకు తరలించుటకు మోసం చేసేవారిని నమ్మొద్దని, ఆ విధంగా ఎవరైనా వ్యవహరించినట్లయితే కఠినమైన చర్యలు తీసుకుంటామని, పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులలో నిర్వహించిన సిజేరియన్ కాన్పులపై ప్రతి సిజేరియన్ సెక్షన్ డెలివరీని క్షుణ్ణంగా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు.




# నేటి నుంచి చౌడమ్మ లింగమంతుల జాతర

## జాతరకు ముస్తాబైన ఆలయాలు

## విశేషంగా హాజరు కానున్న యాదవ భక్తులు

పెన్‌పహాడ్,25మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పెన్‌పహాడ్ గ్రామ శివారులో అనాదిగా వెలసిన చౌడమ్మ లింగమంతుల స్వామి జాతర నేటి నుండి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి నిర్వాహకులు తెలిపారు. యాదవులకు అత్యంత ప్రీతికరమైన ఈ జాతరను మండలంలోని వివిద గ్రామాలు,ఇతర మండలాల నుండి యాదవ భక్తులు విశేషంగా తరలిరానున్నారు.3రోజులపాటు జరుగనున్న ఈ జాతరకు ఆలయాలు అందంగా ముస్తాబు చేశారు. కమిటి ఆధ్వర్యంలో యాదవులు గజ్జెల కట్టిన వస్త్రాలతో భాజా భజంత్రీలతో అత్యంత వైభవంగా ఈ జాతర జరగనుంది.జాతర సందర్భంగా మొక్కుల్లో భాగంగా భక్తులు వారి మొక్కులు చెల్లించనున్నట్లు కమిటి నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులకు అందించే దుస్తులు త్వరితగతిన అందించాలి

## కుట్టుమిషన్ కేంద్ర్రాలను సందర్శించిన అధికారులు

పెన్‌పహాడ్,25మే,ప్రభాతవార్త:

ఈ విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పాఠశాలలో పున:ప్రారంభానికి ముందే ఏకరూప దుస్తులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు అన్నారు.శనివారం విద్యార్థులకు అందించవలసిన దుస్తులను మహిళా సంఘాల ద్వారా కుట్టిస్తుండగా, మండల కేంద్రంలోని ఆ కుట్టుమిషన్ కేంద్రాలను ఆయన సందర్శించి మాట్లాడారు.మండలంలోన 52 ప్రభుత్వ పాఠశాలల్లో 2337 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, వారికి ఏకరూప దుస్తులను అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే క్లాత్‌ను అందించారని అయితే ఇప్పటికీ మహిళా సంఘాలవారు మండలంలోని లింగాల,పెన్‌పహాడ్, పొట్లపహాడ్ గ్రామాలలో 50 శాతం దుస్తులను కుట్టడం జరిగిందని,మిగిలిన 50 శాతం వచ్చే నెల 4వ తారీఖు వరకు పూర్తి చేసి



పాఠశాలలకు వెంటనే విద్యార్థు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అజయ్ నాయక్,ఏపివో రవి, మహిళా సంఘాల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యావంతుడైన రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

## జడ్పీటిసి అనిత అంజయ్య

పెన్‌పహాడ్,25మే,ప్రభాతవార్త:

ఈ నెల 27న జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటిసి మామిడి అనిత అంజయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో తెలంగాణ ప్రాంతం చిన్నాభిన్నమై దుర్భర పరిస్థితులను ఎదుర్కొన్నదని,తెలంగాణ రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అందరికి విద్య,అట్టడుగు వర్గాలకు విద్యాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేసిందని అన్నారు.ఎస్సీ,ఎసీ, బిసి మైనార్టీ జనరల్ వర్గాల విద్యార్థులకు 1022 గురుకులాలను నెలకొల్పి అందులోనూ అత్యంత వెనుకబడిన అనాథ బాలలకు ప్రత్యేక రిజర్వేషన్‌లు అమలు చేసి డిగ్రీ వరకు ఉచిత ఉన్నత విద్యను అందించారన్నారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. విద్యావంతులకు ఓటు వేస్తే విద్యాభివృద్ధి జరుగుతుందన్నారు.



# ఎన్నికల పోలింగ్ కేంద్ర్రాలను పరిశీలించిన అధికారులు

పెన్‌పహాడ్,25మే,ప్రభాతవార్త:



ఈ నెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఎంపిడివో జె.వెంకటేశ్వర్‌రావు, ఎంపివో నరేష్‌లు శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలన్నారు.ముఖ్యంగా త్రాగునీటు,నీడ కొరకు టెంట్లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు.పోలింగ్ సోమవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పట్టభద్రులైన ఓటు హక్కును కలిగిన మండలంలోని సుమారు 2వేల మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 446,447 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడు తూ.. నల్లగొండ, ఖవ ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరిశెట్టి నరసింహులు, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ భాస్కర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాం నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల సత్యనారాయణ, తుర్కపల్లి టౌన్ ప్రెసిడెంట్ బొరెడ్డి మహిపాల్ రెడ్డి, సీతా నరసింహులు యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలని గ్రామ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో ప్రచారం

నూతనకల్,25మే,ప్రభాతవార్త:




రేపు జరుగనున్న నల్లగొండ,ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామ కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య పట్టభద్రులను కలిసి ఓట్లు అడిగి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, నాయకులు పొదిల వెంకటయ్య, లింగాల వెంకన్నగౌడ్, చిర్ర శ్రీనాథ్ గౌడ్, జలగం గౌతమ్, పట్టభద్రులు పిల్లలమర్రి మల్లయ్య, అనంతుల రామకృష్ణ,షేక్ అంజాద్ పాషా, మునిగడప వేణుచారి, జలగం సరస్వతి, మద్దెల మధు, జలగం శ్రీనాథ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ రాజాపేటలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలో శనివారం తీన్మార్ మల్లన్న గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులైన ఓటర్లను ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ కోరారు. ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్న గెలిస్తే పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

# జాతీయ సమైక్యత క్యాంపులో ప్రతిభ కనబరిచిన ఆలేరు ఎన్సిసి విద్యార్థులు

ఆలేరు ప్రభాతవార్త: ఈనెల 14వ తేదీ నుండి 12 రోజుల పాటు హైదరాబాద్ మేడ్చల్ సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లు పొందిన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి, ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్‌లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్సీసీలో శారీరక దృఢత్వం కోసమే కాక మానసిక వికాసానికి తోడ్పడే విధంగా శిబిరాలు ఉండడం విద్యార్థులకు భావి జీవితంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ జాతీయ క్యాంపు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ద్వారా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను కలుసుకొని, వారి వారి సంస్కృతులు తెలుసుకోవడం తద్వారా జాతీయ



సమైక్యతకు తోడ్పడతారని అన్నారు. ఈ జాతీయ క్యాంపులో సర్టిఫికెట్లు పొందడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని అవి సాధించడం వల్ల భవిష్యత్తు చదువుకు తోడ్పడతాయని అన్నారు. సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కోనపురం వైష్ణవి, కొరుటూరు వైష్ణవిలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

# రాకేష్ రెడ్డికి 1వ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి కావాలా ప్రభుత్వానికి డబ్బా కొట్టే వ్యక్తి కావాలా, ఒక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరం పట్ట భద్రులకు ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఫెల్యూర్ గవర్నమెంట్ అని ఎద్దేవా చేసారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు కావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలు రైతుల కన్నీళ్లు చూడడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలు వడగానే రాష్ట్రంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని అతి కొద్ది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, రాష్ట్ర ప్రజలందరూ కేసీఆర్‌నే కోరుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు



పరిష్కరించడంతో పాటు ప్రభుత్వం పెద్ద పెండింగ్‌లో ఉన్న, ప్రైవేట్, ఇంటర్, డిగ్రీ కళాశాల, స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయడంలో రాకేష్ రెడ్డి ప్రధాన పాత్ర పోషిస్తాడని అన్నారు. ఇవన్నీ సాధ్యం కావాలంటే పట్టభద్రులు ఆలోచించి సీరియల్ నెంబర్ 3పై మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ అమరేందర్, కొలుపుల అమరేందర్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరై భూపాల్ మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాల జీఓలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, గొరిగి




సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, తుర్కపల్లి సురేందర్, సుబ్బారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశుగ్రాసం బహుకరణ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన సుద్దాల దక్షిణామూర్తి, వెన్నకూచి సందీప్ శర్మలు ధ్యాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గల గోశాలకు దాదాపు రెండు వేల దేశీ ఆవులకు సరిపడే ట్రాక్టర్ గడ్డిని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిలాగా భావించే గోమాతను గోవధకు దూరంగా ఉంచాలని ఉద్దేశంతో ఈ ధ్యాస ఫౌండేషన్ వారు చేస్తున్నటువంటి పుణ్య కార్యక్రమానికి తోచిన సహాయం అందజేయాలని, దాతలు ముందుకు వచ్చి గోమాతకు పశుగ్రాసం సమర్పించాలని కోరారు.

# ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు నిరుద్యోగ, యువత కీలక పాత్ర పోషించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఈనెల 27న జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం నిరుద్యోగ యువత కీలక పాత్ర పోషించాలని, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ పరిధిలోని ఎస్వి హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువ కులంతా ఏకమై మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్ కుమార్, ఒక్కదుగా సోమయ్య, తంగళ్ళపల్లి రవికుమార్, కౌన్సిలర్లు, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# దశరథను పరామర్శించిన కాసం

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపల్ పరిధిలో బహదూర్ పేటలో ఇటీవల బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ భార్య జంపాల సుజాత అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని శనివారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమార స్వామి, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్, నరేందర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, కళ్లెం రాజు, ఐడియా శ్రీనివాస్, జెట్టా వెంకటేష్, పాత్రికేయులు కుళ్ళ సిద్ధులు, కొరుటూరి ఉపేందర్, దయ్యాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాకేష్ రెడ్డిని గెలిపించాలి

ఆలేరు ప్రభాతవార్త:



నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆలేరు మున్సిపల్ పరిధిలో 11.12వ వార్డులలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీల స్కీములు అంటూ అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. ప్రజలంతా కేసీఆర్‌ని కోరుకుంటున్నారని అన్నారు. పట్టభద్రులంతా విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెల్లి నర్సింహులు, జింకల భరత్, ఎండి.మహమూద్, సిద్ధులు, జలందర్ పాల్గొన్నారు.

# ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

మోటకొండూర్ ప్రభాతవార్త: మోటకొండూర్ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రియమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. ఆయన శనివారం పట్టభద్రుల ఇంటింటికి వెళ్లి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల



ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని, ప్రశ్నించే గొంతుకని శాసనమండలికి పంపించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తండా కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ రెడ్డి, గాజుల బాలరాజు, సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బైరపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఉన్న పలు ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో, ఆర్డీవో, ఎంపిడివో కార్యాలయాలతోపాటు అనేక ప్రైవేట్ కార్యాలయాలలోని గ్రాడ్యుయేట్‌లను, జర్నలిస్ట్‌లను కలిసి ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల, రైతుల, మహిళల, యువత సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. రాబోయే రెండు, మూడు నెలల్లో గ్రూప్ 1, గ్రూప్ 2, 3 ఉద్యోగాలతో పాటు నిరుద్యోగ యువత కోసం డిఎస్‌సి పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగాలను అందించేందుకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై



పోరాడే తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె.సైదా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోతుల జ్ఞానయ్య, కార్యదర్శి బొంత సైదులు, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, మాజీ ఎంపిటిసి ముశం సత్యనారాయణ, గౌడ సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ, మీసాల కిరణ్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాలు బలపరిచిన ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

### సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ మే 25 ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో పోటీ చేస్తున్న సిపిఐ, సిపిఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఓటువేసి గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వామపక్ష లౌకిక శక్తులు బలపరిచే తీన్మార్ మల్లన్న గెలుపు అభివృద్ధికి మలుపు కావాలన్నారు. అవినీతి బిఆర్ఎస్, మతోన్మాద బిజెపి అభ్యర్థులకు ఓటువేసి మోసపోవద్దని పట్టభద్రులను కోరారు. రానున్న రోజుల్లో ఎంపి ఎన్నికలలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం



ఖాయమన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, శీలం శ్రీను, ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకటనారాయణ, తుమ్మకొమ్మ యోనా, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు చిన్నం వెంకన్న, పాశం వీరబాబు, గణపారపు శ్రీను, దుగ్గి వేణు, ఉప్పతల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారికి వసంతసేవ

మఠంపల్లి మే 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీస్వామివారికి వసంతసేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. బొ ్రా వాసుదేవాచార్యులు, ఆలయ అర్చకులు వైఖానస ఆగమ పండితులచే శాస్త్రోక్తంగా పూజా కార్య క్రమాలు నిర్వహించారు. స్వామివారి వసంతసేవ అనంతరం చక్రతీర్థం, అష్ట హోమం, పూర్ణాహుతి, సాయంత్రం 6గం.లకు దోపు ఉత్సవం, ధ్వజారోహణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ



కళ్యాణోత్సవాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర ్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, రామాచార్యులు, బ్రహ్మాచార్యులు, పద్మనాభాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీ న రసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దందాలు చేసే మల్లన్నను ఓడించాలి

గరిడేపల్లి, మే 25 ప్రభాతవార్త

పట్టభద్రుల సమస్యల పై ప్రశ్నించే గళాన్ని ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించాలని మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రాం సైదులు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని పొనుగోడు గ్రామంలో శనివారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం పేరుతో జనాలని బెదిరిస్తూ కోట్లాది రూపాయలు తీన్మార్ మల్లన్న సంపాదించుకున్నారని ఆరోపించారు. ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తు మహిళల బ్రతుకులతో చెలగాటం ఆడారన్నారు. చాయి పైసలకు దిక్కులేని మల్లన్నకు కోట్లాది రూపాయలు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. పట్టభద్రులంతా మోసగాడు అయిన మల్లన్నను ఓడించాలన్నారు. విద్యాధికుడు, సమాజ సేవకుడు యువ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డికి బ్యాలెట్ పత్రంలోని మూడో నంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామంటు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారం వచ్చాక గాలికి వదిలివేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ పొనుగోడు గ్రామశాఖ అధ్యక్షులు చామకూరి అంజిగౌడ్ ఆధ్వర్యంలో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్ నగర్ వార్త

## పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారులు

నేరేడుచర్ల మే 25 ప్రభాతవార్త



ఈనెల 27న జరిగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో అధికారులు ఏర్పా ట్లు చేశారు. శనివారం స్థానిక పోలింగ్ కేంద్రాలను ఐసిడిఎస్ పిడిపి వెంకటరమణ, ఎండివో సోమసుందర్‌రెడ్డిలు పరిశీలించి తనిఖీ చేశారు. నేరేడుచర్ల పట్టణం, మండలంలో 2290 పట్టభద్రుల ఓట్లకుగాను 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 488 పోలింగ్ బూత్‌లో పురుషులు 487, మహిళలు 273, 489 పోలి ంగ్ బూత్‌లో పురుషులు 485, మహిళలు 290, 490 పోలింగ్ బూత్‌లో పురుషులు 519, మహిళలు 236 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఈ కేంద్రాలకు గాను 12 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తహసిల్దార్ సురభి సైదులు, 15 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్‌లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలుచేస్తూ 5గురికి మించి ఎక్కువ గుంపులుగా ఉండకూడదని అధికారులు తెలిపారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు

మేళ్లచెరువు మే 25 ప్రభాతవార్త

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, విష్ణు సహస్రనామ పారాయణములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలు అర్ధరహితం, బాధాకరం

### మహేశ్వర్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

మేళ్లచెరువు మే 25 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఓబిసి జిల్లా చైర్మన్ శెట్టి రామచంద్రరావు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని, చాలా బాధాకరమనా ్నరు. అట్టి అనుచిత వా ్యఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహేశ్వర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారత సైనికుడిగా, రాష్ట్రపతి భవన్ ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా, మరియు 30 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపిగా నీతి నిజాయితీతో పనిచేశారని, ఉత్తమ్ వైట్ పేపర్‌లా మచ్చలేని వ్యక్తి అని అలాంటి ఉన్నతమైనవ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేయడం క్షమించరాని విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అనేక మందిముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను మండలంలో గెలిపించాలి

*తిరుమలగిరి, మే 25, ప్రభాతవార్త:*
తిరుమలగిరి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ...పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తాం ఎమ్మెల్యే సామేలు చెప్పారు. కేసీఆర్ పై పోరాటం చేసిన తీన్మార్ మల్లన్నకు అండగా ఉండాలి మనమందరం ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైన నరేష్ సుంకర జనార్దన్ కందుకూరి లక్ష్మయ్య పేరాల వీరేష్ జమ్మిలాల్ కందుకూరి అంబేద్కర్ మరియు 9 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,



ఎన్ఎస్‌యుఐ నాయకులు, పట్టణ గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*తిరుమలగిరి, మే 25, ప్రభాతవార్త:*
ఈ నెల 27వ తారీకు మే నెల 2024న జరిగే శాసనమండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి రంగంలో ఉన్నారని. అజాతశత్రువు సేవా తత్పరుడు గత 40 సంవత్సరాలుగా నిక్కార్సైన బీజెపి కార్యకర్తగా పార్టీకి సమాజానికి సేవలందిస్తూ ఒక కమిట్మెంట్తో సిద్ధాంతపరమైన రాజకీయాన్ని నమ్ముకొని దేశభద్రత కోసం, దేశ నిర్మాణం, ధర్మం కోసం పనిచేస్తూ తన జీవితాన్ని మొత్తం కూడా ఈ సమాజానికి అంకితం చేసినటువంటి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు (1) మీ అమూల్యమైన ఓటు వేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో నిరుద్యోగుల హక్కుల సాధన కోసం ప్రశ్నించే గొంతును ఇవ్వవలసిందిగా బీజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వై దీనదయాల్ అన్నారు. శనివారం నాడు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ప్రచారం రాజకీయ స్వార్థంతో ఈ ఉప ఎన్నికకు



అవసరము కల్పించిన బీఆర్ఎస్ పార్టీని, తరచూ పార్టీలు మార్చే అభ్యర్థిని దింపిన కాంగ్రెస్ పార్టీని, చిత్తుగా ఓడించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు చిరబోయిన హనుమంతు కొండ సోమయ్య మేకల శ్రీనివాస్ రెడ్డి మూల వెంకటరెడ్డి బోడ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

*: తుంగతుర్తి, మే 25 ప్రభాతవార్త:*
కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటుతో భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి పట్టభద్రుల కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలే కాక ఆగస్టులో రూ.2లక్షల రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు ప్రవేశ పెట్టనున్నట్లు పేర్కొన్నారు. జూన్ 5 తరువాత బీఆర్ఎస్ మొత్తం ఖాళీ అవుతుందని జోస్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పట్టభద్రులు కాంగ్రెస్ బలపర్చిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేసి తీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార ్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా



నాయకులు ఒరిగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి, నవీన్ రెడ్డి, రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, కటకం వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకన్న, కటకం సూరయ్య, కటకం కిష్టయ్య, బొంకూరు సుమన్, రంజిత్, బొంకూరి రమేష్, బొంకూరి నాగయ్య, అబ్దుల్లా, మాచర్ల, అనిల్, యాకన్న, అబ్దుల్లా అక్కినపల్లి రాములు, అక్కినపల్లి నరేష్, వీరబోయిన రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్ను గెలిపించాలి

*కొండమల్లేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న అన్నారు. శనివారం



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గంలోని అన్న వర్గాల పట్టభద్రులతో తీన్మార్ మల్లన్నకు అత్యధిక ఓట్లు వేయించే బాధ్యత మున్నూరు కాపు సంఘం నాయకులు తీసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి మున్నూరు కాపు సభ్యులను చైతన్యవంతం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు త్వరలో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నియోజకవర్గ అధ్యక్షుడు కోట్ల జగదీష్ పటేల్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార ్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటనర్సయ్య, వాసుదేవులు, నియోజకవర్గ అధ్యక్షులు కోట్ల జగదీష్ పటేల్, కొండమల్లేపల్లి అధ్యక్షుడు పెద్దశెట్టి సుధాకర్, కోట్ల వెంకటేశ్వర్లు, వాసుదేవులు, గోవర్ల శ్రీను, వన్నాల శ్రీను తదితరులు

# నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

*కొండమల్లేపల్లి, మే 25 ప్రభాతవార్త:*
వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ప్రతీరోజు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోబడుతాయని పోలీసులు తెలిపారు. పట్టణ కేంద్రంలోని



స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి శనివారం 18 వాహనాలపై కేసులు నమోదు చేయబడినాయని దెలిపారు. చాలా మంది వాహనదారులు తమ వాహనాలక నెంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలపై ప్రయాణిస్తున్నారని అది చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతీ వాహనదారుడ ట్రాఫిక్ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్ వాహనాలకు బిగించుకోవాలని, కొంత మంది నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతూ అనేక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. నంబర్ ప్లేట్ లేని యెడల ఎంవీయాక్ట్ కింద కేసులు నమోదు చేయబడుతాయని హెచ్చరించారు. మండల కేంద్రంలో వాహనాలు నడిపితే ఎంవీయాక్ట్ రూల్స్ ప్రకారం తల్లిదండ్రులపైన కూడా కేసు నమోదు చేయబడుతుందని తెలిపారు.




# దుర్గ ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

*తిరుమలగిరి, మే 25, ప్రభాతవార్త:*
ధర్మ సమాజ్ పార్టీ ధరనమ యుద్ధం వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి బరిగెల దుర్గాప్రసాద్ మహారాజ్ గెలుపు కోసం మండల కేంద్రంలోని పట్టభద్రులందరూ 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీల ప్రజల పక్షాన భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించే గొంతుకు డాక్టర్ శిశారదన్ మహారాజ్ బలపరిచిన ధర్మసమాజ్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగెల



దుర్గాప్రసాద్ మహారాజుకు మొదటి ప్రాధాన్యత సిరియల్ నెం 11 ఓటు వేయగలరని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు పేరాల శ్రీనివాస్ మహారాజ్ విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

*తిరుమలగిరి, మే 25, ప్రభాతవార్త:*



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మట్లాడుతూ ఈ నెల 27న జరిగే నల్లగొండ - వరంగల్ - ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను సీరియల్ నెంబర్ 2 పై మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె పట్టభద్రులని కోరారు. ఆమె వెంట మామిడి అజయ్ లింగారెడ్డి పరమేష్ మాధవి ఇమ్మడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే సామేల్

*తిరుమలగిరి, మే 25, ప్రభాతవార్త:*



తుంగతుర్తి నియోజవకర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో ఈ నెల 27న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను కోరిన ఎమ్మెల్యే మందుల సామేలు ఆయన వెంట తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు పై నరేష్ అవును అధ్యక్షుడు పేరాల వీరేష్ శంకర్ జనార్దన్ కందుకూరి లక్ష్మయ్య అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్త వహించాలి: ఏఈఓ అన్వేష్ రాజ

అనంతగిరి ప్రభాతవార్త:

గ్రామాలలో వర్షాలు ముందస్తుగా రావడంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి వరికి కావలసిన భూసారాన్ని చేకూర్చడంలో పచ్చి రొట్టెను పొలాలలో వేయుటకు దుక్కులను దున్ని అంతా సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా రైతులు మేలు రకమైన విత్తనాలను వాడి అధిక దిగుబడిని సాధించాలని త్రిపురవరం క్లస్టర్ ఏఈఓ అన్వేష్ రాజ్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని వాయిల సింగవరం వసంతాపురం తెల్లబండ తండా గ్రామాలలోని రైతులకు నాసిరకం విత్తనాలు వాడి నష్టపోవద్దని అవగాహన కల్పించారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదును పొందాలని సూచించారు. లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని ఆ విధంగా కొనుగోలు చేస్తే పంట నష్టం జరిగితే వ్యవసాయ అధికారులను సంప్రదించి ఆ డీలర్ ద్వారా కంపెనీ నుంచి నష్టపరిహారం పొందవచ్చు అని తెలిపారు. సరైన ప్యాకింగ్ సీల్ లేబుల్ ధ్రువీకరణ పత్రం ఉన్న విత్తనాల సంచులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల సంచులపై విత్తన రకం ల్యాబ్ నెంబర్, గడువు తేదీ, తదితర వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకోవాలని రైతులకు వివరించారు. ప్యాకింగ్ లేని సీల్ తీసి ఉన్న విత్తన సంచులు పగిలిన విత్తన ప్యాకెట్లు మూతలు తీసిన డబ్బాల్లోని విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. ఏదైనా సూచన కొరకు వ్యవసాయ అధికారులను సంప్రాదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, డొంకెన రాజు గౌడ్, కందుకూరి వేణు, ఆకుల భాస్కర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌కు సిద్ధమైన మెట్ట రైతులు

మునగాల ప్రభాతవార్త:



ఖరీఫన సీజన్‌కు మెట్ట రైతులు సిద్ధమయ్యారు. వివరాలుకెళ్తే మండల పరిధిలోని నాన్ ఆయకట్టు గ్రామాలైన నేలమర్రి మాధవరం వెంకటరాంపురం తాడ్వాయి రేపాల కలకోవా నరసింహుల గూడెం విజయరాఘుపురం రైతులు మెట్ట పైర్లు సాగు చేసేందుకు దుక్కిని దున్ని సిద్ధమయ్యారు. ఇప్పటికే నాన్ ఆయకట్టు గ్రామాల్లో కూడా ఎస్సారెస్పీ నీరు అందడంతో కొంతవరకు వారిపైర్లు పండడం మిగిలిన భూములలో పత్తి వేసేందుకు దుక్కిని అదును చేశారు. వర్షాన్ని ఎదురుచూస్తున్న రైతులకు తొలకరి జల్లులు ఊరటం ఇచ్చాయి. దీంతో పదనుండటంతో కలుపు మొలకెత్తకుండా ముందస్తుగా దుక్కిని దునడంతో పైరు సమయంలో తొందరపాటు ఉండకుండా సాగు ముందుకు సాగుతుందని రైతులు తెలుపుతున్నారు.

## సంగీత మండపం నిర్మాణానికి రూ.10లక్షల విరాళం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి ఆలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న సంగీత మండపం నిర్మాణానికి రూ.10లక్షల విరాళాన్ని చెక్ రూపంలో ఆలయ అధికారులకు అందజేశారు. ాప్ైాద్ ాంాబాద్ నారాయణగూడకి పి.నవనీత్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని పూజలు చేసిన అనంతరం రూ.10లక్షలు చెక్‌ని ఆలయ అధికారులకు నవనిత్ రెడ్డి దంపతులు అందజేశారు.



# ఫీజు నియంత్రణ చట్టం తేవాలి: ఎస్ఎఫ్ఐ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్ల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులో నియంత్రణ కోసం చట్టం చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తీర్మానం చేశామని అన్నారు. పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిఎంపిఎస్



జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఇన్చార్జి భాస్కర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కనువిప్పు కలిగేలా తీర్పు ఇవ్వాలి

కోదాడ ప్రభాతవార్త:



మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుందని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామ్‌చందర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, అలాగే దేశవ్యాప్తంగా 400 పైగా స్థానాలు గెలిచి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధగల నాయకుడు శాసనమండిలో పోరాడే సత్తా ఉన్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకురాలు నూనె సులోచన, కవితా రెడ్డి, ఒరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీపరుడైన ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి: కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఉమ్మడి నల్లగొండ వరంగల్ కమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. పల్ల రాజేశ్వర్ రెడ్డి ఎందుకు రాజీనామా చేశారు ఈ ఉప ఎన్నిక బలవంతంగా విద్యావంతులపై ఎందుకు రుద్దడం జరిగిందో తెలియజేయాలి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు పట్టభద్రులు ఆకర్షితులు కావద్దని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బీజేపీకి అసలు పోటీయే కాదని అన్నారు. పార్టీలు మారే అవకాశ వాద రాజకీయాలు చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టభద్రులు ఓటు



వేయరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి అశోక్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా అధికార ప్రతినిధి ఆకుతోడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలించిన అధికారులు


మునగాల ప్రభాతవార్త:




మునగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌లను తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జడ్పిహెచ్ఎస్‌లో 484, 485 రెండు బూతుల్లో పోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మునగాల మండలంలో ఎమ్మెల్సీ ఓటర్లు 2028 ఉన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 2028లలో పురుషులు 1402 మహిళలు 626 ఉన్నారన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట ఆర్ఐ రాధారెడ్డి, కార్యదర్శి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో శనివారం రఘునాథపురం, చల్లూరు, రేణిగుంట, బొందుగుల గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల పట్టభద్రులను కలిశారు. ఈ కార్యక్రమంలో మహిలా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత, రాష్ట్ర కోశాధికారి రీతు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర, రాష్ట్ర నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుజరామచంద్రన్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ మెటీరియల్ పంపిణీకి సిద్ధం





## ఎన్నికల నిర్వహణకు 340 మంది నియామకం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు

**ప్రభాతవార్త, సూర్యాపేట:** శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు మెటీరియల్ సంసిద్ధంగా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ పోలింగ్ మెటీరియల్, ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిషప్షన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికకు 340 మంది సిబ్బందిని నియమించామని, 16 రూట్ల వారీగా 71 కేంద్రాల్లో ఈ నెల 26న పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో నియమించిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. నాలుగు నియోజక వర్గాల్లోలోని 71 కేంద్రాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 19 సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని అన్ని చోట్లా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.సి.ఈ.ఓ అప్పారావు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్ష ఏర్పాట్లను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** వచ్చే జూన్ 9న గ్రూప్-1 పరీక్ష సందర్భంగా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన గ్రూప్-1 పరీక్షకు కావలసిన ఏర్పాట్లపై డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్రతో కలిసి సంబంధిత శాఖల సమన్వయ సమావేశంలో సమీక్షిస్తూ భువనగిరి పట్టణంలోని 9 పరీక్షా కేంరదాలలో మదర్ థెరిసా హైస్కూల్, మాంటెస్సోరి హైస్కూల్, దివ్యబాల విద్యాలయం హైస్కూల్, వెన్నెల ఇనిస్టిట్యూట్ ఆఫన బీజీనెస్ అడ్మినిస్ట్రేషన్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, భువనగిరి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్, పెంటగే నగర్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ కాలేజీ, పహడీ నగర్‌లోని శ్రీ నవభారత్ డిగ్రీ, పిజీ కాలేజీ, జాగృతి డిగ్రీ, పీజీ కాలేజీ కేంద్రాలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, మొత్తం 3349 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలియజేస్తూ పరీక్షా కేంద్రాలను పరిశీలించి అవసరమైన అన్ని వసతులను కల్పించాలని, గ్రూప్-1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండు రూట్ల ఏర్పాటుతో ఒక రూటులో 5 సెంటర్లు, ఇంకొక రూట్‌లో 4 సెంటర్లు ఉంటాయని, పది మంది అబ్జర్వర్లను, 9 మంది డిపార్టుమెంటల్ ఆఫీసర్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను, 39 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, వీరందరికీ రీజనల్ కోఆర్డినేటరు, జిల్లా నోడల్ అధికారి, పోలీసు నోడల్ అధికార్ల సమన్వయంతో ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యుత్ అంతర్గత వైరింగ్ పరిశీలించాలని, సబ్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రానికి వచ్చే లైన్ చెక్ చేసుకోవాలని, పరీక్ష సందర్భంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ అధికారి, మున్సిపల్ కమీషనర్ పరీక్షా కేంద్రాలలో ఏమైనా పనులుంటే ఈనెల 31లోగా పూర్తి చేసుకోవాలని, బందోబస్తు దృష్ట్యా పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉన్న భవనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రం వద్ద పార్కింగ్ పాయింట్, డ్రాపింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, అధికారులు సులభంగా పరీక్షా కేంద్రాలకు వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద బయట వ్యక్తులు లేకుండా చూడాలని, మహిళా పోలీసు ఏర్పాటుతో మహిళా అభ్యర్థులను తనిఖీ చేయాలని, ఏర్పాటు చేసిన 2 రూట్లలో ఎస్కార్ట్ పటిష్టంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్ష రోజు మొత్తం జీరాక్సు సెంటర్లు మూసివేయాలని తెలిపారు. పరీక్ష మెటీరియల్ స్ట్రాంగ్ రూము నుండి పరీక్షా కేంద్రాలకు, తిరిగి పరీక్ష అనంతరం స్ట్రాంగ్ రూముకు మంచి సామర్థ్యం ఉన్న వాహనాలలో తరలించాలని, అలాగే చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే అభ్యర్థులకు అదనంగా, ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేయాలని, మొత్తం పరీక్షా కేంద్రాలలో శానిటైజర్స్, మెడికల్ సదుపాయాలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, పరీక్షా కేంద్రాలు పరిసరాలలో రెండు రోజుల ముందే పారిశుద్య చర్యలు చేపట్టాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, దివ్యాంగ అభ్యర్థుల కోసం స్క్రైబ్స్‌ను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రానికి నియమించిన చీఫ్ సూపరింటెండెంట్ ఎలక్ట్రిసిటీ, కుర్చీలు, బెంచీలు, ర్యాంపు తదితర వసతులు ఉన్నట్లు ధృవీకరించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, భువనగిరి ఆర్‌డిఓ అమరేందర్, ట్రాఫిక్ ఏసీపీ ఎం.ప్రభాకర్ రెడ్డి, ప్రొఫెసర్ బాలాజీ, మున్సిపల్ కమీషనర్ రామాంజులు రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, జిల్లా రవాణా అధికారి బి.సాయికృష్ణ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్.వంశీకృష్ణ, విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాసరావు, ఆర్‌టీసీ డివిజనల్ మేనేజరు శ్రీనివాస గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, పరీక్షల విభాగం సూపరింటెండెంట్ పార్థసింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్ళు త్వరగా పూర్తి చేయాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**మోటకొండూర్ ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హన్మంతు కె.జెండగే అన్నారు. మోటకొండూర్ మండలంలో శనివారం ఆయన మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని నాంచారి పేట, గ్రామంలో పీఎసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. మండల కేంద్రంలో వరి ధాన్యం నిల్వలు చాలా ఉన్నాయని, ముందస్తు వర్షాలు పడుతున్న నేపథ్యంలో ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శాంతిలాల్, ఆర్ఐ నరేష్, ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, ఎఈఓ సంధ్య, బాలకృష్ణ, బంగారి రైతులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక రిటర్నింగ్ అధికారి దాసరి హరి చందన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నుండి ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న 12 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన మెటీరియల్ సరఫరా, బ్యాలెట్ బాక్సుల సీలింగ్, వాటిని తిరిగి రిసెప్షన్ కేంద్రాల తేవడంలో పాటించాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. బ్యాలెట్ బాక్సులు సీల్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే స్టిక్కర్లు, ఏజెంట్ల సంతకాలు వంటి అన్నింటిపై వివరంగా తెలియజేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి 50 మంది ఓటర్లుకు ఒక వైలెట్ కలర్ స్కెచ్ పెన్ ఇవ్వడం జరుగుతుందని, దాని ద్వారానే ఓటరు ఓటు వేసేలా చూడాలని తెలిపారు.



పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను క్లోజ్ కంటైనర్‌లో మాత్రమే నల్లగొండ పంపించాలని కోరారు. ప్రిసైడింగ్ అధికారి డైరీ, ఫారం-16లను పరిశీలించేందుకు అన్ని జిల్లాలలో సరిపోయినన్ని బృందాలను ఏర్పాటు చేయాలని, పిఓ డైరీ పూర్తిగా కరెక్టుగా ఉండేలా చరనయలు తీసుకోవాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో అప్పగించాల్సిన డాక్యుమెంట్లు అన్ని పూర్తిగా అందించేలా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బందికి వసతులు, వారి సంక్షేమంపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు ప్రచారం చేయకూడదనే విషయాన్ని, అలాగే 144 సెక్షన్ విధింపు, పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు ప్రింట్ మీడియాలో జారీ చేసే రాజకీయ ప్రకటనలకు ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాల్సిందిగా రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలింగ్ ముగిసిన తర్వాత అర్ధరాత్రి సమయానికి నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చేలా చూడాలని, ఎట్టి పరిస్థితులలో మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ చేసే విధంగా సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేసేందుకు టీములను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ, పురుష ఓటర్ల శాతాన్ని వేరువేరుగా పంపించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు అనుమతించకూడదని, అంతేకాక వాటర్ బాటిల్లు, ఇంక్ పెన్నులు లాంటివి తీసుకురాకుండా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఎమ్మెల్సీ ఎన్నికల జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు.

